ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 28 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 296 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

పదహారేళ్లలోపు పిల్లలకు థియేటర్లలోకి

## నో ఎంట్రీ



## రైతుల ఖాతాల్లో రైతు భరోసా

# నగదు జమ..

- -4.41 లక్షల మందికి 569 కోట్ల సాయం
- -రైతు కూలీలకు రూ.10 కోట్ల ఆత్మీయ భరోసా
- -ఒకే రోజు నాలుగు పథకాల అమలు ప్రారంభం
- -561 మండలాల్లో 577 గ్రామాల్లో లబ్దిదారులు
- -15,414 కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డుల జారీ
- -పాత కార్డుల్లో అదనంగా 1.03 లక్షల మంది చేర్పు
- -72 వేల మందికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు
- -ఇండ్ల కోసం 80.50 లక్షల మంది దరఖాస్తులు
- -ఇప్పటికి 40 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తి
- -ఇళ్ల స్థలాలున్న వారు 21.30 లక్షల మంది
- -స్థలాలు లేనివారు 18.7 లక్షల మందిగా నిర్ధారణ!
- -వారంలో పూర్తి కానున్న పరిశీలన ప్రక్రియ
- -ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం: తుమ్మల
- -అచ్చంపేట మార్కెట్ కమిటీ ఘటనపై మంత్రి ఆరా






**హైదరాబాద్, జనవరి 27 (అక్షరం న్యూస్)** రైతు భరోసా పథకం నిధులు ఆదివారం (ఈ నెల 26) అర్ధరాత్రి నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో టకీ టకీమని పడతాయంటూ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగానే సోమవారం ఆయా రైతులకు నగదు జమ అయింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకం కింద 561 మండలాల్లోని 577 గ్రామాలకు చెందిన 4,41,911 మందికి పెట్టుబడి సాయం అందింది. మొత్తం 9,48,333 ఎకరాలకు సంబంధించి రూ.569 కోట్లు ఖాతాల్లో జమయ్యాయి. వీరితోపాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు కూడా సాయం అందింది. మొదటి విడతగా తొలి రోజు 18,180 మంది వ్యవసాయ కూలీల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.6 వేల చొప్పున జమ చేశారు. ఈ రెండు పథకాలకు కలిపి రూ.579 కోట్లను ఆర్థికశాఖ విడుదల చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఆదివారం ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే.



## ట్రంప్ సంతకంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో

# కీలక ట్విస్ట్

**హైదరాబాద్, జనవరి 27 (అక్షరం న్యూస్)** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు తిరగనుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో ( పాటు శ్రవణ్ రావులను అమెరికా ప్రభుత్వం డిపోర్ట్ చేయనుంది. అమెరికాలో వలసదారులు, క్రిమినల్ కేసులో నిందితులను ఆయా దేశాలకు అప్పగించాలని ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు రిమైండర్స్ లెటర్లను హైదరాబాద్ పోలీసులు పంపనున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు కోర్ట్ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే.




మిగతా 2లో..

## మున్సిపాలిటీలలో ప్రారంభమైన

# ప్రత్యేక అధికారుల పాలన..

**హైదరాబాద్, జనవరి 27 (అక్షరం న్యూస్)** తెలంగాణలోని మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారుల పాలన నేటి నుంచి ప్రారంభమైంది. రాష్ట్రంలోని 128 మున్సిపాలిటీల్లో పాలక మండళ్ల గడువు ఆదివారంతోఓ ముగిసింది. దీంతో ఆ పురపాలికల్లో పాలన కోసం ప్రత్యేక అధికారులను నియమిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ జీవో 15 విడుదల చేశారు. నస్పూర్, కొత్తపల్లి మంచిర్యాల మున్సిపాలిటీలు కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీనమైనందున 128 మున్సిపాలిటీల్లో ప్రత్యేక పాలన అమల్లోకి తెస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ నెల 28 నుంచి కరీంనగర్ మున్సిపల్



## శ్రీచైతన్య విద్యాసంస్థలకు

# భారీ షాక్

### సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు



**హైదరాబాద్, జనవరి 27 (అక్షరం న్యూస్)** : మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు

## తెలంగాణ ఆర్టీసీలో మోగిన

# సమ్మె సైరన్

### 21 డిమాండ్లతో నోటీస్

**హైదరాబాద్, జనవరి 27 (అక్షరం న్యూస్)** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీస్ ఇచ్చాయి ఆర్టీసీ కార్మిక సంఘాలు. 21 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇచ్చారు కార్మికులు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయకపోవడంపై ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో..



## దేశ నిర్మాణంలో యువతకు

# స్ఫూర్తినిస్తున్న ఎన్‌సీసీ

- -ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు కృషి
- -ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక
- -ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

2లో..



## ఉగ్రవాద వ్యాప్తి

# ప్రమాదకరం

- వారి వ్యూహాలను భద్రతా సంస్థలు పసిగట్టాలి:
- గ్రేహౌండ్స్ ద్వారా కఠోర శిక్షణ: డీజీపీ
- ఘనంగా కేఎస్ వ్యాస్ స్మారక సభ

2లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# నిందితుడికి బెయిల్..

**హైదరాబాద్, జనవరి 27 (అక్షరం న్యూస్)** సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ కేసులో అడిషనల్ ఎస్పీ తిరుపతన్న కు ఎట్టకేలకు బె యిల్ లభిం చింది. రాజకీయ నేతలు, హైకోర్టు న్యాయమూర్తులు సహా పలువురి



# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదు జమ..

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు శ్రీకారం చుట్టిన రేవంత్ సర్కారు.. వీటి ద్వారా తొలిరోజు మొత్తం 6,15,677 మంది అర్హులకు లబ్ధి చేకూర్చింది. ఆయా గ్రామాల్లోని రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతోపాటు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు కార్డులు జారీ చేశారు. ఇల్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. 26న బ్యాంకులకు సెలవు కావడంతో సోమవారం ఉదయం నుంచి ఈ నిధులు రైతుల ఖాతాల్లోకి చేరాయి.

భూమిలేని రైతు కూలీలకు రూ.6 వేలు..

తొలిసారిగా ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మొదటి విడతకుగాను రూ.10.91 కోట్లను విడుదల చేసింది. తొలి రోజు 18,180 మంది వ్యవసాయ కూలీల ఖాతాల్లో ఒక్కో కుటుంబానికి రూ.6 వేల చొప్పున ఈ నగదును జమ చేశారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. కాగా, గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన వారి నిరీక్షణ ఫలించింది. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల జారీని ప్రభుత్వం ప్రారంభించింది. వీటితోపాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేశారు. తొలి రోజు మొత్తం 15,414 కొత్త కార్డులు ఇచ్చారు. వీటి ద్వారా 51,912 మందికి లబ్ధి చేకూరనుంది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అదనపు సభ్యుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేశారు. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేయనున్నారు. ఇక ఇల్లులేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా 72 వేల మందికి తొలి రోజు ఇంటి పత్రాలను అందజేశారు.

ఇండ్ల దరఖాస్తుల పరిశీలన వారంలో పూర్తి..

ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తుల పూర్తిస్థాయి పరిశీలన ప్రక్రియ మరో వారంలో పూర్తి కానుంది. ప్రస్తుతం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సర్వే కొనసాగుతోంది. 2023 డిసెంబరులో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం గ్రామీణ ప్రాంతాల్లో 69,83,895 దరఖాస్తులు, జీహెచ్‌ఎంసీ పరిధిలో 10,70,659 దరఖాస్తులు కలిపి మొత్తం 80,54,554 దరఖాస్తులు వచ్చాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఇప్పటివరకు 7.77లక్షల దరఖాస్తుల పరిశీలన జరగ్గా.. మిగిలినవాటిని పరిశీలిస్తున్నారు. పథకం ప్రారంభానికి ముందుగానే దరఖాస్తుదారుల పరిశీలనతో పాటు, సర్వే చేసిన వాటిలో అర్హులు, అనర్హులను కూడా తేల్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం మొదటిదశలో క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల వివరాలను సేకరించాలని, రెండో దశలో వాటిని 360 డిగ్రీల సాఫ్ట్‌వేర్‌లో ఉంచి క్షుణ్ణంగా పరిశీలించి పథకానికి అర్హులో, కాదో తేల్చాలని నిర్ణయించింది. కాగా, ఈ నెల 26న ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి ముందు.. మొదటి విడత అర్హులుగా తేల్చినవారి జాబితాలను ప్రకటించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ గ్రామసభల్లోనే మరోసారి పథకానికి దరఖాస్తులు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. దాంతో పూర్తిస్థాయి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నిలిచిపోయింది.

40 లక్షల దరఖాస్తుల పరిశీలన..

మండలానికో గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు ప్రారంభమైన నేపథ్యంలో.. మళ్లీ ఇప్పుడు పూర్తిస్థాయి పరిశీలనపై అధికారులు దృష్టి సారించారు. పథకం కోసం వచ్చిన మొత్తం 80.50 లక్షల దరఖాస్తుల్లో ఇప్పటివరకు సుమారు 40 లక్షల వరకు పూర్తిస్థాయి పరిశీలన జరిగింది. ఇందులో 21.30 లక్షల మందికి ఇళ్ల స్థలాలుండగా.. మరో 18.70 లక్షల మందికి ఇళ్ల స్థలాలు లేవని తేలినట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఆర్‌సీసీ ఇండ్లలో ఉంటున్నట్లు వచ్చిన దరఖాస్తులను అధికారులు పక్కనబె ట్టారు. మొదటి ప్రాధాన్యం కింద ఎంచుకున్న కేటగిరీల వారికి ఇళ్లను కేటాయించిన తరువాత ఆర్‌సీసీ ఇండ్లలో ఉంటున్న వారిలోనూ నిజమైన అర్హులకు ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్నట్లు తెలిసింది. పూర్తిస్థాయి పరిశీలనలో వచ్చిన వివరాల ప్రకారం 28-30 శాతం రేకుల షెడ్లు, 25 శాతం గుడిసెలు, పూరిళ్లు, మిగిలిన వారు జీఐ షీట్లు, టార్పాలిన్ పట్టాలు కప్పుకొన్న ఇళ్లు, టైల్డ్ రూఫ్ ఇళ్లలో ఉంటున్నట్లు తేలింది. ఇక తాజాగా నిర్వహించిన గ్రామసభల్లోనూ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు లక్షల్లో వచ్చాయి. వీటి పరిశీలనకు అవసరమైన సూచనలను త్వరలో విడుదల చేయనున్నారు. పరిశీలన పూర్తయ్యాక అర్హులుగా తేలిన వారికి పథకం అందనుంది.

తొలిరోజు రైతు భరోసా కింద

జమ అయిన నగదు జిల్లాలవారీగా..

| జిల్లా | ఎకరాలు | రూ. కోట్లలో |
|---|---|---|
| ఆదిలాబాద్ | 24150 | 14.49 |
| కొత్తగూడెం | 65117 | 39.07 |
| హన్మకొండ | 23833 | 14.3 |
| జగిత్యాల | 25817 | 15.49 |
| జనగాం | 26517 | 15.91 |
| భూపాలపల్లి | 14450 | 8.67 |
| గద్వాల | 20783 | 12.47 |
| కామారెడ్డి | 13917 | 8.35 |
| కరీంనగర్ | 26600 | 15.96 |
| ఖమ్మం | 47367 | 28.42 |
| ఆసిఫాబాద్ | 14367 | 8.62 |
| మహబూబాబాద్ | 30233 | 18.14 |
| మహబూబ్‌నగర్ | 28783 | 17.27 |
| మంచిర్యాల | 14533 | 8.72 |
| మెదక్ | 23433 | 14.06 |
| మేడ్చల్ | 5233 | 3.14 |
| ములుగు | 13767 | 8.26 |
| నాగర్ కర్నూలు | 38417 | 23.05 |
| నల్లగొండ | 78217 | 46.93 |
| నారాయణపేట | 23117 | 13.87 |
| నిర్మల్ | 17600 | 10.56 |
| నిజామాబాద్ | 30950 | 18.57 |
| పెద్దపల్లి | 16900 | 10.14 |
| రాజన్న సిరిసిల్ల | 20433 | 12.26 |
| రంగారెడ్డి | 33867 | 20.32 |
| సంగారెడ్డి | 40250 | 24.15 |
| సిద్దిపేట | 61267 | 36.76 |
| సూర్యాపేట | 63067 | 37.84 |
| వికారాబాద్ | 18633 | 11.18 |
| వనపర్తి | 20417 | 12.25 |
| వరంగల్ | 21383 | 12.83 |
| భువనగిరి | 44917 | 26.95 |
| మొత్తం | 948333 | 569 కోట్లు |

హామీలను అమలు చేస్తున్నాం: మంత్రి తుమ్మల

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించి.. సోమవారం రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిందని తెలిపారు. మొదటి విడతగా ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున 9,48,333 ఎకరాలకు పెట్టుబడి సాయం అందించినట్లు పేర్కొన్నారు. వీటికి సంబంధించి 4,41,911 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.569 కోట్లు జమ చేశామన్నారు. జిల్లాల వారీగా వివరాలను మంత్రి సోమవారం విడుదలచేశారు. కాగా, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన రైతుల ఆందోళన ఘటనపై అచ్చంపేట ఎమ్మెల్యేతోపాటు అధికారులతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని అన్నారు.

# ట్రంప్ సంతకంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక ట్విస్ట్

వీరిద్దరిని ఇండియాకు రప్పించేందుకు తాజా పరిస్థితిని అనుకూలంగా మార్చుకునేందుకు పోలీస్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వీరిపై బ్లూ, రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. పాస్‌పోర్టు రద్దు, రెండు దేశాల మధ్య నేరస్తుల ఒప్పందం సంబంధించిన లేఖలను పోలీసులు మరోసారి పంపనున్నారు. ఇప్పటికే ఇద్దరిపై ఎల్‌ఓసీలు జారీ చేయడంతో ఇండియాలో అడుగుపెట్టగానే హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఫోన్ టాపింగ్ కేసులో ఏ1గా ప్రభాకరరావు, ఏ6 గా శ్రవణ్ రావు ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధకిషన్ రావు, అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు , డీఎస్పీ ప్రణీత్ రావులను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడికి బెయిల్..

కాగా.. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఒక కీలకమైన ఫైలుపై సంతకం చేశారు. అమెరికాలో తలదాచుకున్న ఇతర దేశాలకు చెందిన నేరస్తులు, క్రిమినల్ కేసులో నిందితులను ఆయా దేశాలను అప్పగించాలని ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుని ఆ ఫైల్‌పై సంతకం కూడా చేశారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇండియా వదిలి అమెరికాలో ఉన్న ఏ1 నిందితుడు ప్రభాకర్‌రావు, ఏ6 నిందితుడు శ్రవణ్‌రావులను ఇండియాకు అప్పగించేందుకు అమెరికా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ పోలీసులు చాలా సార్లు అమెరికా ప్రభుత్వానికి లేఖలు రాశారు. వారిద్దరినీ తమకు అప్పగించాలని రెడ్ కార్నర్ నోటీసును కూడా జారీ చేశారు.

వారి పాస్‌పోర్టులను కూడా రద్దు చేయాలంటూ అమెరికా ప్రభుత్వానికి పలు మార్లు లేఖలు రాశారు హైదరాబాద్ పోలీసులు. ఈ క్రమంలో ట్రంప్ సంతకంతో వచ్చే వారం పదిరోజుల్లో ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు ఇండియా అప్పగిస్తే ఈ కేసులో కీలక అంశాలు బయటపడే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య నేరస్తుల ఒప్పందం చట్టం ప్రకారం మరోసారి అమెరికా ప్రభుత్వానికి హైదరాబాద్ పోలీసులు లేఖ రాసే అవకాశం ఉంది. ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులకు నాంపల్లి కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాలపై పూర్తిస్థాయిలో అమెరికా ప్రభుత్వానికి హైదరాబాద్ పోలీసులు లేఖ రాసే అవకాశం ఉంది.

# మున్సిపాలిటీలలో ప్రారంభమైన ప్రత్యేక అధికారుల పాలన..

కార్పొరేషన్‌లో కూడా ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ డైరెక్టర్‌ను ఆదేశించారు. .

ప్రస్తుతం రాష్ట్రంలో 139 మున్సిపాలిటీలు, 16 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిలో 7 మున్సిపాలిటీలు మినహా మిగిలిన అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నది. గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ వరంగల్, ఖమ్మం, అచ్చంపేట, కొత్తూరు, నకిరేకల్, సిద్దిపేట, జడ్చర్ల మున్సిపాలిటీలకు మాత్రం 2021లో ఎన్నికలు జరిగాయి. మరో నాలుగు మున్సిపాలిటీలు ఏజెన్సీ పరిధిలో ఉన్న పాల్వంచ, మణుగూరు, మందమర్రి, జహీరాబాద్‌లకు ఎన్నికలు నిర్వహించలేదు. ఇక సర్పంచ్ ల గడుపు ముగియడంతో గ్రామపంచాయితి మండళ్ల ఇప్పటికే రద్దు అయ్యాయి. ఇప్పటికే గ్రామాల్లో కూడా ప్రత్యేక అధికారుల పాలన అందుబాటులోకి ఉంది.

# పదహారేళ్లలోపు పిల్లలకు థియేటర్లలోకి నో ఎంట్రీ

హైదరాబాద్: సినిమా థియేటర్లకు పదహారేళ్లలోపు పిల్లలు వెళ్లే సమయ వేళలపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పదహారేళ్లలోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

ఈ మేరకు అన్ని వర్గాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోర్టు సూచించింది. సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేశారు. వేళాపాలా లేని షోలకు పిల్లలు వెళ్లడం వల్ల వాళ్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# తెలంగాణ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్

చేశాయి. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షల ఎత్తివేయాలని డిమాండ్ చేశారు కార్మికులు. 2021 నుంచి వేతన సవరణ హామీలు నెరవేర్చాలని కోరారు.ఆర్టీసీని ప్రయివేట్ పరం చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తుందని ఆరోపించారు కార్మికసంఘాల నేతలు. అద్దె బస్సుల్లో ప్రైవేట్ ఉద్యోగులను నియమించడం తగదన్నారు. రెండు పీఆర్సీలు అమలు చేయాలని.. 27వందల కోట్లు సీసీఎస్, పీఎఫ్ డబ్బులు చెల్లించాలని, ఆర్టీసీలోని అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని యాజమాన్యాన్ని కోరాయి కార్మికసంఘాలు. ఎలక్ట్రిక్ బస్సులను సూపర్ లగ్జరీ, డీలక్స్, సెమీ డిలక్స్, ఎక్స్ ప్రెస్ కేటగిరీల్లో తిప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్మికుల సమ్మె నోటీస్ నేపథ్యంలో బస్ భవన్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. గతంలో సమ్మె సందర్భంగా తలెత్తిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు పోలీసులు.

అలాగే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 21వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ జేఏసీ డిమాండ్ చేస్తోంది. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వం స్పందించే అవకాశం ఉంది. లేనిపక్షంలో సమ్మె చేసే ఆలోచనలో ఆర్టీసీ సంఘం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సమ్మెకు ఆర్టీసీ ఉద్యోగులు సహకరిస్తారా లేదా అనేది ఉత్కంఠంగా మారింది.

కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమను పట్టించుకోవడం లేదని.. తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆర్టీసీ కార్మికులు చెబుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకపోవడంపై ఆర్టీసీ కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పరిస్థితి. ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సుల వల్ల ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని.. అలాగే ఆర్టీసీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడుతున్నారు. అలాగే ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన మహిళలకు ఉచిత బస్సు పథకం కారణంగా పనిభారం కూడా పెరిగిందని కార్మికులు వాపోతున్నారు.

ఈవీ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. సర్వీసుల్లో ఉన్నవారి సమస్యలే కాదు.. రిటైర్డ్ అయిన వారి సమస్యలు ఇంకా తీరనే లేదని, పెండింగ్‌లో బకాయిలు, అడుగు పడని పేస్కేళ్లు, చెల్లించని సీసీఎస్ బకాయిలు, డీఏ బకాయిలు, యూనియన్ల ఏర్పాటు, ప్రభుత్వంలో విలీనం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాల సవరణ ఎన్నో హామీలు ఇచ్చారని ఆర్టీసీ జేఏసీ పేర్కొంది. నోటీసులపై ప్రభుత్వం స్పందించని పక్షంలో సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేసింది.

**బస్సులు ఆగిపోనున్నాయా.. నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ సంఘాలు**

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చింది. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవులపై ఉండటంతో బస్‌భవన్ లోపల ఈడీ మునిశేఖర్‌కు కార్మిక సంఘాలు సోమవారం నాడు నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ బస్ భవన్ వద్దకు భారీగా ఆర్టీసీ కార్మక సంఘాలు చేరుకున్నాయి. దీంతో బస్‌భవన్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తే డ్రైవర్ల ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఉన్న డ్రైవర్లనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.



# శ్రీచైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్

125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు.

కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉగ్రవాద వ్యాప్తి ప్రమాదకరం

**హైదరాబాద్, జనవరి 27 (అక్షరం న్యూస్)**

ఉగ్రవాదం ప్రపంచ సమస్యగా పరిణమిస్తున్నదని, దాని వ్యాప్తిని నిఘా, భద్రతా సంస్థలు ఎప్పటికప్పుడు పసిగట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అలహాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వీసీ డాక్టర్ రాజేన్ హర్షే సూచించారు. పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సోమవారం రాష్ట్ర పోలీసు అకాడమీ ఆధ్వర్యంలో కేఎస్ వ్యాస్ 25వ స్మారక ఉపన్యాస సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేన్ హర్షే 'ప్రపంచీకరణ, ఉగ్రవాదం' అనే అంశంపై మాట్లాడారు.

ఉగ్రవాద సంస్థల వ్యూహాలు, వాటిని ఛేదించే క్రమంలో భద్రతా సంస్థల ప్రతిస్పందనలను రూపొందించడంలో సాంకేతికత, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ల వినియోగం, ఆర్థికంగా పరస్పర సహకారం గురించి వివరించారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. అసాధారణ దూరదృష్టితో గ్రేహౌండ్స్ ఆవశ్యకతను ఊహించి, దాన్ని కేఎస్ వ్యాస్ స్థాపించారని, దాని ద్వారా పోలీసులకు కఠోర శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కేఎస్ వ్యాస్ గొప్పతనాన్ని రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ వివరించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడికి బెయిల్..

ఫోన్లు ట్యాప్ చేశారంటూ నమోదైన కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో అరెస్టయిన తిరుపతన్న 10 నెలలుగా జైలులోనే ఉన్నారు. మొదట బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును తిరుపతన్న పలుమార్లు ఆశ్రయించగా నిరాకరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాగా, విచారణ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఇవాళ (సోమవారం) విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

కేసు విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున సిద్ధార్థ లూథ్రా, తిరుపతన్న తరఫున సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తునకు ఇంకా ఎంత సమయం పడుతుందని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర ధర్మాసనం లూథ్రాను ప్రశ్నించగా.. నాలుగు నెలలంటూ ఆయన తెలిపారు. ఈ మేరకు ఇంకెంత కాలమంటూ ఉన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. అయితే నిందితుడు 10 నెలలుగా జైలులోనే ఉన్నారని, బెయిల్ మంజూరు చేయాలని తిరుపతన్న తరఫు న్యాయవాది సుప్రీంకోర్టును కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు.. పిటిషనర్ వాదనలతో ఏకీభవిస్తూ బెయిల్ ఇచ్చింది. కేసు విచారణకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయొద్దంటూ తిరుపతన్నను ఆదేశించింది.

ఈ మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్నకు భారీ ఊరట లభించినట్లు అయ్యింది. కాగా, బీఆర్ఎస్ హయాంలో రాజకీయ నేతల ఒత్తిడితో అధికారులు చాలా మంది ఫోన్లు ట్యాప్ చేశారని పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. 03, డిసెంబర్ 2023న తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాడే ఆధారాలు సైతం ధ్వంసం చేశారని కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ తిరుపతన్ననే ప్రధాన నిందితుడు అంటూ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. కాగా, దాదాపు పది మాసాలుగా జైల్లో ఉన్న ఏఎస్పీ.. సుప్రీంకోర్టు తీర్పుతో విడుదల కానున్నారు.

# దేశ నిర్మాణంలో యువతకు స్ఫూర్తినిస్తున్న ఎన్‌సీసీ

**న్యూఢిల్లీ, జనవరి 27 (అక్షరం న్యూస్)**

ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగస్వామ్యం లేకుండా ప్రపంచాభివృద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారంనాడు జరిగిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు.

ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు కృషి

ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తినిచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత సరిహద్దులకు ఎన్‌సీసీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు.

'ఒకే దేశం ఒకే ఎన్నికల' డిబేట్‌పై...

'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు కొనసాగించాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు.

'వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యవత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్ అంతర్జాతీయంగా ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజేషన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజిమెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.



# ప్రతిభకు దక్కిన అరుదైన గౌరవం...

**-జిల్లా ఉత్తమ అధ్యాపకుడికి ఘనసన్మానం**
**-అవార్డు నా బాధ్యతను పెంచింది,మద్దిమడుగు సైదులు**





**సూర్యాపేట/ నేరేడుచర్ల/ జనవరి 27 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల... 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన చరిత్ర అధ్యాపకులు మద్దిమడుగు సైదులు ను సోమవారం అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకలలో సైదులు ఈ అవార్డుని కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ మాట్లాడుతూ చరిత్ర అధ్యాపకులు సైదులు విద్యార్థుల పట్ల, వృత్తిపట్ల ఎంతో నిబద్ధతతో,నిజాయితీగా పనిచేస్తూ మన్ననలు పొందారన్నారు. వారు చేసిన సేవలు నిమిత్తం జిల్లా యంత్రాంగము ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. సన్మాన గ్రహీత సైదులు మాట్లాడుతూ ఈ అవార్డు నా బాధ్యత ఇంకా ఎంతో పెంచిందని, నేను చదువుకున్న ఈ కళాశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ఈ కళాశాలలోనే అధ్యాపకుడు గా రావడం నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. పేద మధ్యతరగతి చదివే విద్యార్థులు ఈ కళాశాల ఉన్నతికి కృషి చేయాలని,కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణతి, కే ఎల్ ఎన్ రావు, కే శ్రీనివాస్,వెంకన్న,సునీత,నరేందర్, అంజయ్య, గణేష,నరసింహ చారి,ప్రసాదు,వీరు, అపర్ణ, వీరేష్ లైబ్రేరియన్ జానకి రామిరెడ్డి అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ యన్ జ్యోతికు సన్మానం

**-అయిజ మండలాన్ని మరింత అభివృద్ధి చేయండి**
**-జిల్లా ఉపాధ్యక్షుడు డీలర్ రాముడు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి27/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో అయిజ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని రేషన్ డీలర్ల సంఘం గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు డీలర్ రాములు పేర్కొన్నారు. మండలంలో భూ సమస్యల పరిష్కారంలో ప్రతిభ కనబరిచినందుకు తహశీల్దార్ జ్యోతి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. విషయం తెలుసుకున్న అయిజ మండల రేషన్ డీలర్లు నాగన్న,శ్రీను తదితరులు సోమవారం తహశీల్దార్ ఛాంబర్లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందుకున్న శాంతినగర్ సీఐ టాటా బాబు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి27/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోని2024 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్టా సేవ పతకాలలో జిల్లా నుండి ఎంపిక అయిన 9మందిలో గాను అందులో శాంతినగర్ సీఐ టాటా బాబు ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం సోమవారం నా జిల్లా ఎస్పీ ఛాంబర్లో ఎస్పీ టి శ్రీనివాస రావు చేతుల మీదిగా అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిఐ టాటా బాబు కు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అనంతరం శాంతినగర్ సిఐ టాటా బాబు తోటి అధికాలకు,పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎస్పీ వై మోగిలయ్యా పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ పట్టణ బంద్ ను విజయవంతం చేయండీ

**- ఎన్టీపీసీ యాజమాన్యం భూ నిర్వాసితుల జీవితాలను చీకటిమయం చేసింది**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ విస్తరణకుభూములను త్యాగం చేసినభూ నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతనే ఎన్టీపీసీ యాజమాన్యం అభిప్రాయ సేకరణ చేపట్టాలని 28న ఎన్ టి పి సి బందు విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులుపెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ప్రజలను కోరారు.భూ నిర్వసీతులు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే అభిప్రాయ సేజరణ చేపట్టాలని డిమాండ్ చేసారు. ఎన్టీపీసీ లో ముఖ్య భూమిక పోషించిన కాంట్రాక్టు కార్మికులను ఎన్టీపీసీ యాజమాన్యం విస్మరించిందని కార్మికుల పిల్లలకు మేరుగైనా విద్య వైద్యం సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రామ గుండంలోని ఎన్టీ పీసీ విద్యుత్ ప్రాజెక్ట్ దేశానికి వెలుగులు అంది స్తున్నా.. నిర్వాసి తుల కుటుంబాలు చీకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, తెలంగాణ స్టేజ్-2లో చేపట్టే 2,400 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం కాలుష్యంగా మారుతుందన్నారు. విలువైన భూములు అందిస్తున్న నిర్వాసితులకు ప్రాజెక్టులో ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభావిత, పునరావాస ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించి, మౌలిక వస తులు కల్పించాలన్నారు. కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు కార్పొ రేట్ స్థాయిలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించి ఉచిత వైద్యం అందించాలని డిమాం డ్ చేశారు. యాష్పాండ్ నిర్మాణం కోసం 600 ఎకరాలను సేకరించేందుకు ఈనెల 28న ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోందని, అంతకుముందుగానే నిర్వాసితులకు కల్పించే ప్రయోజనాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కుందనపల్లి, మల్యాలపల్లె, అక్బర్నగర్, బద్రిపల్లె, మొఘల్పహాడ్, మాతంగి కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. లేకుంటే ప్రజాభిప్రాయ సేకరణను బీఆర్ఎ స్ ఆధ్వర్యంలో అడ్డుకుం టామని హెచ్చరించారు.

## కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి.

**-అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి27/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోరాష్ట్ర ప్రభుత్వం కందులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే నియోజకవర్గం లో అల్లంపూర్ చౌరస్తా మరియు అయిజ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప అన్నారు. సోమవారం నా అయిజ మార్కెట్ సబ్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం కందులకు కేంద్ర ప్రభుత్వ%శీ% ప్రకటించిన ? 7550 కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ సరుకును కొనుగోలు కేంద్రానికి వచ్చే సమయంలో కందులు 12 శాతం లోపే తేమ ఉండాలని, సంబంధిత ఏఈఓ తో పంట ధ్రువీకరణ పత్రం, అలాగే పట్టాదారు పాసుబుక్కు,బ్యాంకు పాస్ బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్ లను తీసుకొని రావాలని కచరా లేకుండా తీసుకొస్తే వెంటనే తూకం వేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్,అధికారి నాగేష్,సింగల్ విండో కార్యదర్శి మల్లేష్,సిబ్బంది జీవన్, శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు మైబు,కోట్ల కాజా, నేసే వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బాధ్యతల స్వీకరణ



**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ ఉన్నారు. ఈనెల 25వ రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ ఉన్నారు.తేదీతో నగరపాలక సంస్థ కౌన్సిల్ కార్యవర్గం రద్దయింది. దీంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. మళ్లీ రామగుండం నగరపాలక సంస్థ కౌన్సిల్ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారి పాలన కొనసాగుతుంది.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్యాపేట/నేరేడుచర్ల/ జనవరి 27 (అక్షరం న్యూస్):-**

నేరేడుచర్ల మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. సామాజిక న్యాయ పోరాట యోధుడు మహాజన నేత గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి ఒకనాడు ఏబిసిడి వర్గీకరణ సాధించి రేపు సాధించబోయే మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ పురస్కారం రావడం జాతి చేసుకున్న గొప్ప పుణ్యం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ కొని ఆడారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ మాజీ సర్పంచ్ పల్లెపంగా నాగరాజు మాజీ కౌన్సిలర్ గడపంగ నాగయ్య అమరారపు భరత్ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శీను ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి ఉపేందర్ దూరపల్లి వెంకటేశ్వర్లు మంద నాగయ్య ఒగ్గు వీరబాబు మిడతపల్లి శీను రాపోలు పాల్వాయి ఉదయ్ గోపి అబ్రహం ఇరుగు రవి కోట లక్ష్మయ్య నగరికంటి రామకృష్ణ రాపో వెంకన్న నందిపాటి హిందూజ ఇంజమూరి నాగేష్ ఇంజమూరి వెంకన్న పోతుగంటి మధు రాపోల్ నవీన్ జిలకర రామస్వామి నాగార్జున సైదులు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊటుకూరు సైదులు నరేష్ పాల్గొనడం జరిగింది.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి వినతి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి27/అక్షరం న్యూస్:-మండల పరిధిలో**

కేంద్ర ప్రభుత్వం తేదీ 01-04-2025 నుండి యూపిఎస్ (ఏకీకృత పెన్షన్స్ స్కీం) ను అమలు చేయుచున్న సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటర్ పెన్షన్స్ స్కీం (సిపిఎస్)విధానము నుండి ఏకీకృత పెన్షన్స్ స్కీం (యూపిఎస్) లో చేరుకున్న నేరుగా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) అమలు చేయవలసిందిగా విన్నపం చేస్తూ పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు పచ్చర్ల తిమ్మారెడ్డి హాజరై అయిజ మండల తహసిల్దార్ యన్ జ్యోతి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటియస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దయాల్ ఏబేలు,జిల్లా కార్యవర్గ సభ్యులు యం రవి, పిఆర్టియుటీఎస్ అయిజ క్రియాశీలక సభ్యులు వి భీమేష్,జి నర్సింహులు,ఆర్ సుదర్శన్,యస్ శాంసన్, పక్కిరన్న,తిమ్మప్ప, రామానాయుడు, జహురుద్దీన్,టి గోవింద్, సి వెంకటేష్,మల్లేష్ కుమార్ పాల్గొన్నారు

## లక్ష డప్పులు.. వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 27(అక్షరం న్యూస్):**

సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు.. వేల గొంతులు పేరిట నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ పిలుపునిచ్చారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతి కోసం వర్గీకరణ పోరాటాన్ని ముందుకు తీసుకెళుతున్న మందకృష్ణ మాదిగ పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని దీనికి మాల సోదరులు కూడా సహకరించాలని కోరారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి అయ్యే ఖర్చు ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛందంగా భరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు మాడుగుల ఈశ్వరయ్య, నాయకులు మాడుగుల అశోక్, మాడుగుల గోపి, మాడుగుల తిరుపతి, కండె చిరంజీవి, ఒస్కుల సుమన్, శంకర్, మురళి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా గోదావరిఖని ఎలక్ట్రికల్ ఏడిఈ వెంకటేశ్వర్లుకు పురస్కారం

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించడంలో, వారికి నాణ్యమైన విద్యుత్తును నిరాటంకంగా సరఫరా చేయడంలో ప్రతిభ కనబరిచినందుకుగాను గోదావరిఖని ఎన్పీడీసీఎల్ ఎలక్ట్రికల్ ఏడీఈ కే.వెంకటేశ్వర్లు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్ లో టీజీఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, వెంకటేశ్వర్లుకు పురస్కారం అందజేసి, అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతతో వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు పాల్గొన్నారు. కాగా వెంకటేశ్వర్లు ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకోవడం పట్ల ఎన్పీడీసీఎల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితోపాటు ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# సేవకు ప్రతి రూపం శ్రీ ధర్మశాస్త్ర వ్యవస్థాపకులు కౌటం బాబు

- అనార్దుల అకలి తీర్చడం ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకోవాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సేవకు ప్రతి రూపం శ్రీ ధర్మశాస్త్ర వ్యవస్థాపకులు కౌటం బాబు ,అనార్దుల అకలి తీర్చడం ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పట్టణం పోచమ్మ దేవాలయం ఆవరణలో ఉచిత ఇడ్లీ సాంబర్ పంపణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా అనార్దుల అకలి తీరిస్తు మధ్యాహ్నం భోజనం అందిస్తున్న ధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదిక ఉదయం పూట పేద వారు అకలితో బాధపడవద్దని ఉచిత ఇడ్లీ సాంబారు అందించడం గొప్ప విషయం అన్నారు. పేదవారికి అండగా నిలుస్తున్న శ్రీ ధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదిక వ్యవస్థాపకులు కౌటం బాబును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామగుండం నియోజకవర్గం లో పేదవారికి సేవ చేయడం తమ విధిగా భావించాన్నారు. తాము ఎమ్మెల్యే గా 5 ఎళ్లు కాలంలో పేద వారికి అనాథలకు అన్ని విధాలుగా అండగా నిలిచామని విజయమ్మ పౌండేషన్ ద్వారా సేవ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో తాజా మజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు శ్రీ ధర్మశాస్త్ర నిత్యఅన్నదాన వెదక వ్యవస్థాపకులు కౌటం బాబు నాయకులు చల్లా రవీందర్ రెడ్డి నారాయణదాసు మారుతి సురేష్ నీరటి శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ తదితరులు పాల్గొన్నారు

# కుల సంఘ భవనం నిర్మించి ఇవ్వాలని ప్రజావాణిలో వినతి

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 27: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నేతకాని కులస్తులకు గోదావరిఖనిలో రెండు ఎకరాల స్థలంలో నేతకాని సంక్షేమ భవనం నిర్మించి ఇవ్వాలని నేతకాని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ నేతకాని సమాజం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పదివేల మందికి పైగా ఉన్నారని, వారు ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందలేదని తెలిపారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేతకాని కులస్తులకు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే ప్రజాసంఘాల ప్రతి కార్యక్రమాల్లో నేతకాని కులస్తులను కూడా భాగస్వాములు చేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో కూడా నేతకానీ కులస్తులకు భవన నిర్మాణం చేపట్టాలని కోరినప్పటికీ భవన నిర్మాణం చేపట్టకుండా నేతకాని కులాన్ని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వమే నా నేతకాని కులస్తులను ఓటు వేసే యంత్రాలుగా చూడకుండా, నేతకాని కులాన్ని విస్మరించకుండా వారి సమస్యలు పరిష్కరిస్తూ, నేతకాని సంక్షేమ భవనం నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్, నేతకాని సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి మల్లేష్, కామెర పద్మ, దుర్గం చిన్నక్క, మాదాసు సుధాకర్, బండారి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్ట్ మూడు యూనిట్ల నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కు 785 పోలీసులతో బందోబస్తు

పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రేపు జిల్లా పరిషత్ పాఠశాల జ్యోతి నగర్, ఎన్టిపిసి లో జరిగే ఎన్ టి పి సి నూతన 2400 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం కార్యక్రమం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఎన్టిపిసి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం సందర్భంగా కాజీపల్లి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి గారు భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 785 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. లిఏసీపీలు -05, సీఐ లు -25, ఎస్ఐ లు -48, మహిళా ఎస్సై-13, ఏ ఎస్ ఐ / హెడ్ కానిస్టేబుల్ 58, కానిస్టేబుళ్లు-393, మహిళా కానిస్టేబుళ్లు-145, హెూంగార్డ్స్ 62, మహిళా హెూంగార్లు 35 మంది మొత్తం 785 మందితో పోలీసు అధికారులు సిబ్బందితోలి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి గారు తెలిపారు. సమావేశం ప్రాంతం, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి %ఋూౄూ% లు ఇంచార్జ్ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పికప్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా సమావేశం ప్రాంతంలో సెక్టర్ ల వారిగా ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలి, సమావేశం కు హాజరు అయ్యే ప్రతి ఒక్క అధికారి భద్రత మన బాధ్యత. ప్రతి ఒక్కరి తో మర్యాదగా ప్రవర్తించాలి. ఏదైనా సమస్య సృష్టిస్తే వీడియో రికార్డింగ్ చేయాలి. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు శుభాకాంక్షలు..

## గోదావరిఖనిలో స్వీట్లు పంపిణీ



**జ్యోతి నగర్ జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ప్రధాని చౌరస్తాలో ఎంఎస్పి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ కన్నూరి ధర్మేందర్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం స్వీట్లు పంపిణీ చేశారు. హాజరైన నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 40 సంవత్సరాల నుండి ప్రజా పోరాటంలో ఉంటూ అణగారిన వర్గాల కోసం ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసి చిన్నపిల్ల ఉండే జబ్బులకు ప్రభుత్వం ఉచిత ఆపరేషన్ ద్వారా ఆరోగ్యశ్రీ సాధించిన వికలాంగులకు పెంచిన వృద్ధులకు వితంతులకు మించిన సాధించిన ఘనత మందకృష్ణ మాదిగ ది తెల్ల రేషన్ కార్డు దారులకు రెండు కేజీల ఇప్పించిన చరిత్ర మందకృష్ణ మాదిగ సొంత కావున దీనిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ కి అవార్డు ఇవ్వడం జరిగింది అని అన్నారుఈ కార్యక్రమంలో పల్లె బాబు మాదిగ, కోటగిరి పాపయ్య కాసిపేట రాజయ్య, మచ్చ విశ్వాస్, తాళ్లపల్లి లక్ష్మణ్,
ఈదునూరి కొమురయ్య, మాతంగి కుమార్, రాచర్ల రాజేశం, కోటపల్లి దుర్గాప్రసాద్, ఇరువురాళ్ల సంతోష్, చిలుక ప్రసాద్, మామిడిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలవ్వండి

పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్

హెచ్‌కెఆర్ టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పెద్దపల్లి టౌన్ జనవరి 27 అక్షరం న్యూస్**

రక్తదానంతో ప్రాణదాతలవ్వాలని పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. 36వ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బసంత్ నగర్ హెచ్‌కెఆర్ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం వివిధ రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, రక్తదానంపై అపోహలు వీడాలని సూచించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు ప్రశంసా పత్రాలతోపాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బసంతనగర్ ఎస్ఐ స్వామి, ఎన్‌హెచ్‌ఎం బ్లడ్ సెంటర్, రెడ్‌క్రాస్ సొసైటీ వెంకటేశ్వర్ రావు, రాజగోపాల్ రావు, హెచ్‌కెఆర్ అండ్ ఫెయిర్‌వేస్ టీం ప్రాజెక్ట్ మెనేజర్ రామకృష్ణ, మెనేజర్ కన్న బాబు, ఎపిఎం, పిఆర్ రాము, హెచ్ఆర్ సుజిత, టోల్‌ప్లాజా సిబ్బంది, బసంతనగర్ యువకులున్నారు.

## కుల సంఘ భవనం నిర్మించి ఇవ్వాలని ప్రజావాణిలో వినతి



**పెద్దపల్లి టౌన్ జనవరి 27 అక్షరం న్యూస్**

నేతకాని కులస్తులకు రెండు ఎకరాల స్థలంలో నేతకాని సంక్షేమ భవనం నిర్మించి ఇవ్వాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నేతకాని కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ నేతకాని సమాజం రామగుండం కార్పొరేషన్ పరిధిలో పదివేల మందికి పైగా ఉన్నారని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందలేదని తెలిపారు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేతకాని కులస్తులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రజాసంఘాల కార్యక్రమాల్లో నేతకాని కులస్తులను కూడా భాగస్వాములు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని కులాలకు సంక్షేమ భవనాలు నుంచి ఇచ్చినట్లే నేతకాని కులానికి కూడా సంక్షేమ భవనం నిర్మించి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్ నేతకాని సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి మల్లేష్ కామెర పద్మ దుర్గం చిన్నక్క మాదాసు సుధాకర్ బండారి వీరన్న తదితరులు పాల్గొన్నారు

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం పై వర్క్ షాప్ ప్రారంభం




**పెద్దపల్లి రూరల్ జనవరి 27 అక్షరం న్యూస్**

మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ మరియు ఎడ్యునేట్ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ఐబీఎం కంపెనీ వారిచే స్కిల్ బిల్డ్ వర్క్ షాప్ ను ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్ అశ్విని కుమార్ గారు మాట్లాడుతూ కళాశాలలో ఐబీఎం స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం కి సంబంధించి అత్యాధునిక ప్రయోగశాలలు కల్పించబడ్డాయని సంతృప్తి ని వ్యక్తం చేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ టాస్క్ మరియు ఎడ్యునేట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బాధ్యతలు

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి- 27 అక్షరం న్యూస్**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం నగర కార్పొరేషన్ పాలకవర్గం కాలపరిమితి జనవరి 26 ,2025 న ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామగుండం ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ , రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.



## ప్రధానమంత్రి ఆవాసయోజన పథకానికి అర్హులైన

# పేద ప్రజలకు ఇల్లు మంజూరు చేయాలి

### బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 27 అక్షరం న్యూస్:**
అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ అన్నారు సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని తహసిల్దారికి వినతిపత్రం అందజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన నిరుపేదలకు అందడం లేదంటూ వినతి పత్రంలో పేర్కొన్నారు అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద వెంటనే ఇల్లు మంజూరు చేయాలని అర్హులైన లబ్ధిదారులు అందరికి రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని రైతు భరోసా పథకాన్ని అర్హులైన రైతులందరికీ అందించాలని రైతు రుణమాఫీ పేరున రైతులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని వెంటనే రెండు లక్షల రూపాయల వరకు రైతులందరికీ రుణమాఫీ వెంటనే ప్రకటించాలన్నారు గృహ జ్యోతి పథకాన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో అమలు కాలేదని వెంటనే అధికారులు స్పందించి గృహజ్యోతి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని రైతులకు రబి సీజన్లో చివరి ఆనకట్టు వరకు రైతు పొలాలకు నీరు అందించాలని బిజెపి తదితర డిమాండ్లతో ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తోట శ్రీధర్, పురేల దిలీప్, పోగుల శ్రీను ,గరిడే కిషన్, పిల్లల మరి రాములు ,దాసరి కృష్ణ, సిద్ధం వైకుంఠం ,సముద్రాల శీను, ఉప్పుల కుమార్, జంగా కిరణ్ , ఖ్యాతం వేణు ,శివరామకృష్ణ, చీర్లంచ తిరుపతి, కారుపాకుల శంకర్ ,పంజాల సతీష్, రవీందర్, కొమ్ము రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమి కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మద్నూర్ /జనవరి 27(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండల కేంద్రంలోని త్రి సంఘమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పక్కకు ఉన్నటువంటి భూమి ప్రభుత్వ భూమి అనీ సోమవారం రోజున తహసీల్ కార్యాలంలో ప్రజా వాణి లో మాజీ ఎంపీటీసీ కర్రేవార్ రాములు ఫిర్యాదు చేయడం జరిగిందని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. సోమవారం తహసీల్దార్ కు ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 852 ప్రభుత్వ భూమి అనీ తెలిపారు. ఈ సర్వే నంబర్ ను మర్చి ప్రభుత్వ భూమి పై సుమారు 20 షేటర్లు దుకాణ సముదాయలు నిర్మించి నెల నెల లక్షల రూపాయలు అర్జించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక తహసీల్దార్ 852 సర్వే నంబర్ ను పర్షిలించి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమి స్వాధీనం పర్చుకోవడం వలన గ్రామ అభివృద్ధి, ఇతర ప్రభుత్వ పనులకు మూల బిందుగా ఉపయోగంలోకి రావడం జరుగుతుందని తెలిపారు. గత నెలలో రెండు వేరే వేరే సర్వేలు గల 7 ఎకరాల భూమి కబ్జా పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి దృష్టికి తీసుకోవెళ్లిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం తో ప్రజలలో న్యాయం, దర్మం పై నమ్మకాన్ని కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా స్వామ్యం రక్షణ కొరకు అన్యాక్రాంతాలకు, కబ్జాల కు గురైన భూములపై నిజానిర్దన చేసి కబ్జా కు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు.



# అక్షరం దినపత్రిక కేలండర్‌ను ఆవిష్కరించిన...

## వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్







**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 27 (అక్షరంన్యూస్)**
అక్షరం దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ సోమవారం ఆవిష్కరించారు. అక్షరం దినపత్రిక ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దేవబత్తిని సీతారాములు ఆధ్వర్యంలో ఈ క్యాలెండర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన క్యాలెండర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 ఏళ్ల కు పైగా పత్రిక రంగంలో విస్తృత సేవలు అందిస్తున్న పత్రిక యాజమాన్యానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా పత్రిక దినదిన అభివృద్ధి చెంది ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సీతారాములు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ రవిచంద్ర ను జ్ఞాపకం అందించి శాలువా తో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఆది శ్రీకాంత్ , వెన్నుపూస వీరారెడ్డి, కానిస్టేబుల్ అశోక్ కుమార్, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



**పెద్దపల్లి టౌన్ 27 అక్షరం న్యూస్**
మధ్యాహ్న భోజన కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు అని తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం మధ్యాహ్న భోజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ గత పది సంవత్సరాలుగా మార్కెట్లో కోడిగుడ్ల రేటు సీజన్ బుల్ గా 6 నుండి 7 రూపాయలుగా ఉంటుంది కానీ ప్రభుత్వం ?5 మాత్రమే చెల్లిస్తుంది అనేకసార్లు అధికారులకు ప్రభుత్వానికి పాఠశాలలకు సరఫరా చేయాలని విన్నవించుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలు లేవు అలాగే సత్యసాయి ట్రస్ట్ రాగి జావా పౌడర్ని పాఠశాలలకు అందిస్తుంది వారికి రవాణా చార్జి కింద దాదాపుగా ఒక రూపాయి 50 పైసలు ప్రభుత్వం చెల్లిస్తుంది కానీ ఈ జావా చేయుటకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఇలాంటి పారితోషికం కానీ వంట పాత్ర గాని గ్యాస్ కానీ ఇవ్వకుండా ఉచితంగా చేయమని వేధింపులు చేస్తున్నారు 3000 గౌరవ వేతనం కార్మికులపై ముప్పెన దాడి ధనిక రాష్ట్రంలో బంగారు తెలంగాణలో అగ్రగామి దేశంలో 3000 రూపాయల గౌరవ వేతనం చెప్పుకోవడానికి మాకు ఇబ్బందిగా ఉంది కోడి గుడ్డలు ప్రభుత్వం సరఫరా చేసే వరకు ఈరోజు నుండి కోడిగుడ్లను నిలిపివేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ గారికి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చిన ఇది గమనించి ప్రభుత్వం నిత్యవసర సరుకులు మొత్తం అంగన్వాడికి లాగా సరఫరా చేసి కనీసం 10,000 రూపాయల గౌరవ వేతనం పక్షంలో సమరశీల పోరాటాలకు సైతం మధ్యాహ్న భోజన కార్మికుల సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రజిత, పాటు కుల కళావతి, నూనేటి రాధమ్మ, సుల్తానూర్ రేణుక, రాజ్ కుమార్ , గుమ్మడి వరలక్ష్మి, జంగం లక్ష్మి, పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చొరవతో దుప్పట్లు పంపిణిచేసిన - ఎస్సై రవికుమార్

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 27(అక్షరం న్యూస్)**
గంగారం మండలంలో కేంద్రంలో ఉన్న గ్రామాలకు 600 దుప్పట్లను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ - స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరవతో గిరిజన ప్రజలకు చలికాలం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటారని గ్రామాలలో వృద్ధులకు ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మండల మహిళా అధ్యక్షురాలు ఈసం నర్సక్క పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 27 అక్షరం న్యూస్**



రోడ్ భద్రత మాసోత్సవల సందర్భంగా పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పెద్దపల్లి లోని ఐటిఐ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ.... వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల న్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదా లకు గురయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి గారు ఇతర అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా సందీప్



**జఫర్ గడ్,జనవరి27, అక్షరంన్యూస్:**
మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జాఫర్గడ్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జాఫర్గడ్ గ్రామానికి చెందిన చవనబోయిన సందీప్ ని నియమించడం జరిగింది అని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా చవనబోయిన సందీప్ మాట్లాడుతూ..నా ఎన్నికకు సహకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య,రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్,నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్,స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, జిల్లా నాయకులు బానోతు రాజేష్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య,మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు,బజ్జూరి మణికంత్,మండల కాంగ్రెస్ నాయకులకు నాతోటి కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు నాకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి చేర్చే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల మాజీ మంత్రి సంభాని తదితర ప్రముఖులతో స్వర్గీయ ఉప్పుకు ఘన నివాళులు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)**
అటవీ శాఖ ఉద్యోగిగా పదవీ విరమణ చేసి ఇటీవల మృతి చెందిన ఉప్పు నర్సింహారావుకు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తదితర ప్రముఖులతో కలిసి ఘన నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా కల్లూరులో సోమవారం మధ్యాహ్నం జరిగిన నర్సింహారావు పెద్దకర్మకు ఆకుల గాంధీ, మున్నూరుకాపు ప్రముఖులు లక్కినేని రఘు,పెద్దబోయిన దుర్గాప్రసాద్, కనిశెట్టి నర్సయ్య, యాసా రామారావు తదితరులు హాజరై ఆయన చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. నర్సింహారావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## వారణాసిలో జెండా వందన వేడుకలో బిజెపి నాయకులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జనవరి 27 (అక్షరంన్యూస్)**
ప్రధాని నరేంద్ర మోడీ పోటీ చేసి గెలిచిన వారణాసిలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలో తల్లాడ మండల బిజెపి మండల అధ్యక్షులు చల్లా నాగులు, తల్లాడ మండల నాయ కులు పాల్గొని జాతీయ పతాకా నికి వందన కార్యక్రమం నిర్వహి ం చారు. నరేంద్ర మోడీ వారణా సిని అనేక పర్యాయలుగా అభివృ ద్ధి పథంగా నడిపించి హిందూ సాంప్రదాయం కనిపించేలా నీలువెత్తు నిదర్శనంగా యావత్ భారతదేశానికి కనిపించేలా అభివృద్ధి చేశారు. అనంతరం వారణాసిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండల ప్రజలు ఎప్పుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి..

గణతంత్ర వేడుకల్లో అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి వెంకటరమణ.

అభినవ్ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు ఖమ్మంలో 200 మీటర్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీ....





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)**
భారత రాజ్యాంగం పట్ల ప్రతి విద్యార్థికి సమగ్రమైన అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ప్రపంచంలోనే అత్యున్నతమైనటువంటి విలువలు కలిగిన భారత రాజ్యాంగం భారతదేశంలోని ప్రజలకు వారి హక్కులకు శ్రీరామరక్ష అని ఖమ్మం త్రీ టౌన్ లోని పంపింగ్ వెల్ రోడ్ లో గల అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి వెంకటరమణ, డైరెక్టర్ అరుణకుమారి అన్నారు. ఆదివారం అభినవ్ హైస్కూల్లో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన వెంకటరమణ అనంతరం మాట్లాడుతూ... భారత రాజ్యాంగం విలువలు గురించి వివరించారు.

ఈ సందర్భంగా 200 మీటర్ల భారీ జాతీయ పతాకాన్ని అభినవ్ హైస్కూల్ నుండి గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు ప్రదర్శనగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజీవ్ గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, తదితర ప్రముఖుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామం, భారత రాజ్యాంగం స్వాతంత్ర సమరయోధుల పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా ఇలాంటి ప్రదర్శనలు, ర్యాలీలు చేయడం అవసరం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## కాళేశ్వరం జోన్ క్రీడాకారులకు ట్రాక్ సూట్స్ పంపిణీ చేసిన సీపీ



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కరీంనగర్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం కాళేశ్వరం జోన్ తరపున ప్రాతినిధ్యం వహించడం కోసం ఎంపికైన క్రీడాకారులకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ పోలీస్ అధికారులతో కలిసి ట్రాక్ సూట్స్ అందచేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ క్రీడల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారులు తప్పకుండ నేను మెడల్ సదిస్తాను అనే బలమైన నమ్మకం పట్టుదలతో పోటిలలో పాల్గొనాలి అని సూచించారు. కాలేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, కాళేశ్వరం జోన్ కి ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు.

## పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ ..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)**
ఖమ్మం కార్పొరేషన్ 15వ డివిజన్ కొత్తగూడెం కు చెందిన యాదవ సంఘం నాయకులు పల్లెబోయిన పుల్లారావు –సుజాత దంపతుల కూతురు చి. కుసుమాంజలి పుష్పాలంకరణ సందర్బంగా జరిగిన వేడుకలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పుష్పాక్షితలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో హాజరైన పలువురు యాదవ సంఘం



నాయకులు, యాదవులు జరిగిన చర్చలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు చట్టసభలలో గాని, జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సముచిత స్థానం కల్పించే వరకు, గొర్రెల పెంపకం దారుల సమస్యలు పరిష్కారం కొరకు గతంలో జరిగినట్లుగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని, వర్గాల కతీతంగా, పార్టీలకతీతంగా యాదవులు ఐక్యతతో సమస్యల కొరకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల వెంకటనరసయ్య పల్లెబోయిన రామ సంగం, రాములమ్మ,యరగొర్ల హనుమంతరావు, మొరిమేకల కోటయ్య,చేతుల నాగేశ్వరరావు మేకల నాగేశ్వరావు, మలీదు వెంకటేశ్వర్లు, బొల్లి కొమరయ్య,చిర్ర శంకర్, తుప్పటి రవి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బమ్మిడి శ్రీనివాస్, బొల్లు సైదులు, పొదిలి సతీష్ దుబాకుల వెంకటేశ్వర్లు, బండారి ప్రభాకర్, సత్తి వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్ర దానం నగదు పంపిణీ...

### సంతోష్ మలాని పేరు మీద ప్రతి ఆదివారం మేడిపల్లి సెంటర్లో అన్నదానం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి కృష్ణానగర్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వేణుమాలని సోదరుడు మోహన్ మలాని సతీమణి సంతోష మలాని దశదినకర్మను పురస్కరించుకొని సోమవారం కృష్ణానగర్ లో పేద మహిళలకు నగదు వస్త్రాలు పంపిణీ చేశారు. ఆదివారం మేడిపల్లి సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంతోష్ మలాని పేరు మీద ప్రతి ఆదివారం మేడిపల్లి సెంటర్లో పేదవారికి అన్నదానం నిర్వహిస్తామని వేణుమాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుమాలని దంపతులు ప్రవీణ్ కుమార్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈలప్రోలు శ్రీనివాసరావు ను అభినందించిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ జనవరి 27 (అక్షరంన్యూస్)**
వైరా మండల పరిషత్ కార్యాలయం నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గత కొన్ని సంవత్సరాల నుండి ఈలప్రోలు శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తున్నాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం లో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పనితీరు ప్రశంస పత్రాన్ని ఈలపోలు శ్రీనివాసరావు అందుకున్నారు .ఈ సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అధికారిని సరస్వతి ,ఎంపీ ఓ జోష్ణ ,సహచర కంప్యూటర్ ఆపరేటర్లు కట్ల రజిని, ప్రభాకర్ తో పాటు పలువురు కార్యాలయ సిబ్బంది ,సెక్రటరీలు ఈలప్రోలు శ్రీనివాసరావును సన్మానించి అభినందించారు.

## సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నిజమైన అర్హులైన లబ్ధిదారులకు అందించాలి...

మాస్ లైన్ నేత ఎన్.వి రాకేష్ డిమాండ్. ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు ఎంపిక చేసి అమలు చేయడంలో జరిగినటువంటి అవకతవకలను సరిచేసి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు.
కామేపల్లి మండల కేంద్రానికి వచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైనటువంటి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా సమగ్రమైనటువంటి సర్వే చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలు వెల్లడించడంలో కానీ, రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలు వెల్లడించడంలో ప్రభుత్వం నిజమైనటువంటి లబ్ధిదారులను విస్మరించిందన్నారు. కేవలం కొద్దిమంది పేర్లను మాత్రమే ప్రకటించి వారికి అందిస్తాము అని చెప్పడం సరైనటువంటిది కాదు అన్నారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసినటువంటి తప్పులను ఈ ప్రభుత్వం పునరావృతం కాకుండా చూసుకోవాల్సింది పోయి వారు చేసినటువంటి విధంగానే వీరు కూడా అమలు చేసేటువంటి దుస్థితి నెలకొంది అన్నారు. తక్షణమే నిజమైనటువంటి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసాఅమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ మండల్ నాయకులు చల్లా రాజు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు శాస్త్రీయ మెళకువలు అనే అంశంపై శిక్షణ నిచ్చిన -ప్రముఖ సైకాలజిస్ట్ డా లక్ష్మణ్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి27/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఅయిజ పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు మండల విద్యాశాఖ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు సంయుక్తంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు వ్రాయడంలో శాస్త్రీయ మెలకువలు అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ప్రముఖ సైకాలజిస్ట్ డా లక్ష్మణ్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు పరీక్షలు నిర్భయంగా ఎలా వ్రాయాలి,చదివినది ఎలా గుర్తుంచుకోవాలి అనే అంశాల గురించి విపులంగా తెలియజేసారు. విద్యార్థులు సమాజంలో ఎలా వుండాలి, ఎలా నడుచుకోవాలి, పెద్దలను ఎలా గౌరవించాలో మరెన్నో అంశాలు తెలియజేసారు. 10వ తరగతిలో బాగుగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని జీవితానికి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఈఓ రాములు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాటశాలల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

## శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో వైరా మండల కుమ్మరుల సమావేశం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)**
వైరా మండలం లో గుమ్మడిదల వెంకట నారాయణ ఆధ్వర్యంలో కుమ్మరుల ఐక్యతను చాటుతు కుమ్మరులు రాజకీయం గా ఎదుగుదలకు ప్రోత్సహించాలని రాబోయే గ్రామ ,మండల, మున్సిపాలిటీ ఎలక్షన్స్ లో కుమ్మరుల ప్రాతినిధ్యం పెరగాలని అదేవిధంగా కుమ్మరులు సమస్యలు తెలుసుకోని వాటిని పరిష్కరించే విధంగా ముందుకు వెళ్ళాలని . ముఖ్యంగా రాజకీయం చైతన్యం తీసుకురావాలని దానికి సంబంధించినా విధి విధానలు ద్వార ముందుకు వెళ్లి కుమ్మరుల ఐక్య తను పెంపోదించేలా మందుకు వెళ్ళాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు సిలువేరు జనార్ధన్ ,దరిపల్లి చంద్రశేఖర్ ,చలిగంటి బిక్షం ,దునుకు వేలాద్రి ,దరిపల్లి వీరబాబు ,కొల్లూరి పరిశురాం , విలాసాగరం వెంకటేశ్వర్లు, కొత్త పల్లి వెంకటేశ్వర్లు, సంగేపు వేంకటేశ్వర్లు(ఎల్ ఐసి),కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ,ఇనాగంటి ప్రసాద్,సంగెపు కృష్ణ, దరిపల్లి సాయి, గుడిమెట్ల రవి, విలాసాగారం నరేష్,కొత్తపల్లి నవీన్,దరిపల్లి మధు,విలాసాగరం సురేంద్ర తదితరులు పాల్గొని సమావేశం ని విజయవంతం చేశారు.

## పీహెచ్ సిని తనిఖీ చేసిన రీసెర్చ్ సెంటర్ ప్రతినిధులు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)జనవరి 27:**
మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాంలో భాగంగా పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ప్రతినిధులు జయరాం, కార్తీక్ సోమవారం తనఖీ చేశారు. పీహెచ్సీలో ఆరోగ్య మిషన్ కింద నిర్వహిస్తున్న ప్రోగ్రాంల గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి కమలహాసన్,డిప్యూటీ డీఎంహెచ్వో భాస్కర్, సిహెచ్ఓ రామకిషన్, డాక్టర్ రజియా సుల్తానా, రాజబాబు, సూపర్వైజర్లు సులోచన, రజని, ఫార్మసిస్ట్ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన..

## కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

12 మందికి రూ.4.10 లక్షల మేరకు లబ్ధి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ మేరకు లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, కార్పొరేటర్ దొడ్డా నగేష్ చెక్కులను అందజేశారు. ముదిగొండ, బోనకల్, దమ్మపేట, జూలూరుపాడు, పెనుబల్లి, ఖమ్మం అర్బన్ మండలాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 4.10 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, టీఏసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, కార్పొరేటర్ దొడ్డా నగేష్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ సత్వర చర్యలతో పేదల ఆరోగ్యానికి భరోసా అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారికా నాయుడు, నాయకులు మొగిలిచర్ల సైదులు, ఎయిర్ టెల్ నర్సింహారావు, షేక్ సమీరా తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురికి ఉత్తమ అవార్డులు..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/ 27 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురికి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అవార్డులు అందుకున్నారు. ఎన్ఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న మధు ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఆరు పథకాల కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు మరియు సర్వేయర్ గా పనిచేస్తున్న భరత్ అసైన్డ్ భూములు సర్వే చేయడంలో అధికారుల మందనలు పొంది ఉత్తమ సర్వేయర్ గా ఎంపిక కాగా,అంతేకాక ధరణి ఆపరేటర్ గా పనిచేస్తున్న గుగ్గులోతు రవి కూడా ఉత్తమ ఆపరేటర్ గా ఎంపికైనాడు సమర్ధవంతంగా విధులు నిర్వహి స్తూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఆపరేటర్లగా ప్రభుత్వం గుర్తింపు పొంది అవార్డులకు ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న వీరిని తాసిల్దార్ ఏ.వనిజ ,సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, గిరిదారులు ఏం భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ కార్యవర్గ సిబ్బంది వీరిని అభినందించారు.

# పాత పెన్షన్ పథకం ఇవ్వాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 27:**

కేంద్ర ప్రభుత్వం సిపీఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం యుపీఎస్ లో చేరకుండ, ప్రభుత్వం మెనిఫేస్టోలో సూచించిన విధంగా పాత పెన్షన్ పథకంను వర్తింపజేయాలని పీఆర్టీయు మండల శాఖ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు పాత పెన్షన్ పథకం ఇవ్వాలని కోరుతూ పీఆర్టీయు మండల నాయకులు సోమవారం తహసీల్దార్ మోహ్సిన్ ముఖ్తబకు వినతి పత్రం అందజేశారు. కార్య క్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్షుడు పరిపూర్ణ చారి, నాయకులు సురేష్, రవిందర్, జయకృష్ణ, అజేందర్, శ్రీధర్, కమాలాకర్, ప్రభాకర్, రజిత, కవిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్

# జయప్రదం చేయండి....

**నామాల ఆజాద్,**
**పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,**
**ఖమ్మంలో 4,5తేదీలలో**
**జరిగే జనరల్ కౌన్సిల్ పోస్టర్లు ఆవిష్కరణ.**




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)**

విద్యారంగ బలోపేతం కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, ఫిబ్రవరి 4,5 తేదీలలో బత్తుల నగర్, భద్రాచలం పట్టణంలో జరిగే పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం నగరంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు, గుర్తించారని అన్నారు. రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడిచినా ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పెనుమారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అధ్యాపక, అద్యాపకేతర పోస్టులు భర్తీ చేయడం వదిలేశారని, విశ్వవిద్యాలయాలలో కనీస సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం, దేశంలో అందరికి సమానమైన, నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పీడీఎస్యూ రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్త విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో చర్చించి భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి, విద్యారంగ సమస్యలపై అనేక తీర్మానాలు చేసి , విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్,వెంకటేష్, డివిజన్ కార్యదర్శి పృధ్వి నగర కార్యదర్శి యశ్వంత్, నాయకులు వినయ్, సాదిక్, సందీప్, నాసిర్, అశోక్,ప్రణయ్, ప్రసాద్,స్టాలిన్, మణికంఠ, వెంకటేష్, లక్ష్మణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని డిమాండ్ చేస్తూ..

## తాసిల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న...అమ్ఆద్మీ పార్టీ నాయకులు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 27 (అక్షరంన్యూస్)**

అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వైరా మండల తహసీల్దార్ కు ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ నెల 14 వ తేదీ వరకు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాలను ప్రకటిస్తూ అధికారులు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలన్నీ రసాభాసగా మారాయని వినతిపత్రంలో ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు తమ అనుయాయుల పేర్లను మాత్రమే లబ్ధిదారుల జాబితాలలో చేర్చి అధికారులపై వత్తిడి తెచ్చి గ్రామ సభలలో ప్రకటింప జేశారని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధిదారుల జాబితాలలో చోటు లభించిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత అధికారులను ఆదేశించి, లబ్ధిదారుల జాబితాలలో తప్పులను సరిచేసి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించాలని వినతిపత్రం లో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు గుత్తా నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులున్నారు.



# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి..



**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ**
**ఫిబ్రవరి 10న మాత్రలు వేయించాలి..**
**ఫిబ్రవరి 10న మిస్ అయిన పిల్లలకు**
**ఫిబ్రవరి 17న మాత్రలు వేయాలి.**
**19 సంవత్సరాల లోపు పిల్లలందరికి మాత్రలు వేయించాలి..**
**జనవరి 30 నాడు గ్రామాలలో కుష్టు వ్యాధి పై అవగాహన కల్పిస్తూ గ్రామసభ నిర్వహణ.**
**నులిపురుగుల నివారణ, కుష్టు వ్యాధి నివారణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష...**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)**

నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ, కుష్టు వ్యాధిగ్రస్తుల చికిత్స అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఫిబ్రవరి 10 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు వేయించాలని అధికారులకు సూచించారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్త హీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 మంది ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు, 1618 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలోని, జూనియర్ కళాశాలల్లో గుర్తించిన మొత్తం 2 లక్షల 36 వేల 676 మంది విద్యార్థులు, మొత్తం 3 లక్షల 11 వేల 317 మంది ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేయాలని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి. నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో ఉంచుకున్నామని అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. 1339 మంది ఆశావర్కర్లు, 1739 మంది అంగన్వాడి టీచర్లు, 1260 మంది వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 17 నాడు అందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి పిల్ల వాడికి తప్పనిసరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతంగా చేస్తే అనీమియా వంటి వ్యాధుల విస్తరణ తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం అమలుపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. జనవరి 30 నాడు గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని, మనకు కుష్టు వ్యాధిగ్రస్తులు తగ్గుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ వ్యాధి వస్తుందని అన్నారు. ఒంటిపై ఎలాంటి మచ్చలు ఉన్న వైద్యులను సంప్రదించాలనే అవగాహన ప్రజలకు కల్పించే దిశగా ఈ గ్రామ సభలు జరపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, ఎయిడ్స్, లెప్రసీ నియంత్రణ అధికారి, అడిషనల్ డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకట రమణ, డిఇఓ సోమశేఖరశర్మ, డిడబ్ల్యూఓ కె. రాంగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.



# కొత్తగూడెంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో

## కలెక్టర్, ఎస్పీ లతో కలిసి పాల్గొన్న...



**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 27 (అక్షరంన్యూస్)**

76 వ గణతంత్ర వేడుకల సందర్భంగా ఆదివారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి కృషి చేసిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పాత్రల పంపిణీలో కొత్వాల పాల్గొన్నారు. వివిధ శాఖలు ప్రదర్శించిన స్టాల్స్ ను తిలికించారు.




# ప్రజావాణి దరఖాస్తులను
# ప్రాధాన్యతతో పరిష్కరించాలి....

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)
ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత తో పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన జి. మౌనిక తనకు సొంత ఇండ్లు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొణిజెర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన కుర్రా వీరభద్రం, సర్వేనెంబర్ 298/అ లో ఎకరం భూమి తన భార్య పేరు మీద రికార్డులలో నమోదయిందని, డిసెంబర్ 12, 2016న తన భార్య చనిపోయిందని, ఆ భూమి తన పేరుపై నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఆ భూమిని ఇతరుల పేరిట మార్పిడి చేసి పట్టా పుస్తకం జారీ చేశారని, దీనిపై విచారణ జరిపి తప్పుడు పట్టాను రద్దుచేసి తన పేరు మీద పట్టా జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ వెంటనే విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన శీలం నరేందర్ రెడ్డి తమ గ్రామంలో గృహ నివాసాల మధ్య మొబైల్ టవర్ ఉందని, దీనిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల పంచాయతీ అధికారికి రాస్తూ ఈ అంశంపై గ్రామసభ నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన షేక్ సాదిక్ పాషా తాను గతంలో ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించానని, తనకు గత డిసెంబర్ నెలలో మంత్రి పర్యటన సందర్భంగా గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్



బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అధికారులకు ఆదేశించారని, తనకు ఇప్పటివరకు ఇండ్లు కేటాయించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యిలారపు నాగేంద్రకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/ 27 (అక్షరంన్యూస్)
తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇలారపు పాపారావు సతీమణి నాగేంద్ర మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొమ్మినేని ప్రభాకర్, కోమ్మినేని విద్యాసాగర్, తూము నరసింహారావు, నున్న లక్ష్మయ్య, తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ వారు నాగేంద్ర పార్ధ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యువజన విభాగం నాయ కులు బుజ్జిబాబు, మస్తాన్, అచ్చారావు, ప్రకాష్, బాబు, ఏసుదాసు, రాము, పుల్లయ్య, వెంకటేష్, తదితరులు నివాళులు వారిలో ఉన్నారు.

# జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సహకరించాలి



చిగురుమామిడి జనవరి 27 (అక్షరంన్యూస్)
చిగురుమామిడి మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సహకరించాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డికి, చిగురుమామిడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చిగురుమామిడి మండలంలో గత కొన్ని సంవత్సరాల నుండి వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి ఎలాంటి జీతభత్యాలు లేక, మెరుగైన వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరామని, అప్పటినుండి ఇప్పటివరకు ఇంటి స్థలాల విషయం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి చిగురుమామిడి మండల జర్నలిస్టుల సమస్యను తీసుకువెళ్తానని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల ఇంటి స్థలాలను మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొంకట బాలయ్య, ఉపాధ్యక్షుడు ఎనగందుల రవీందర్, గుడికందుల దాసు, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ముల్కనూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్, పాల్గొన్నారు.

# వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములకి ఘన సన్మానం..


ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 27 (అక్షరంన్యూస్)
5 సంవత్సరాలు వైస్ చైర్మన్ పదవి పూర్తి చేసుకున్న సందర్భంగా వైరా తొలి మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ని ఘనంగా సన్మానించిన జిల్లా మండల పట్టణ నాయకులు వార్డు ప్రజలు అందరూ ఘనంగా సత్కరించి ఐదు సంవత్సరాలు వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమానికి తనదైన ముద్ర వేసుకున్నాడని ప్రజలకి అందరికీ పేదోడువాదోడుగా తలలో నాలికలాగా అందరికీ తన శక్తికి మించి పనులు చేశారని వైస్ చైర్మన్ ని కొనియాడారు. మునుముందు ఇంకా మంచి పదవులు వచ్చి ప్రజలందరికీ మంచిగా సహాయ సహకారాలు అందించాలని వైరా మున్సిపాలిటీ ని అభివృద్ధిలో అగ్రస్థానం నిలపాలని కోరారు.



# ఉన్నత పదవులు అధిరోహించాలి







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 27 (అక్షరంన్యూస్)
వైరా మున్సిపల్ కౌన్సిలర్స్ లయన్స్ వనమా విశ్వేశ్వరరావు ముళ్లపాటి సీతారాములు మాదినేని సునీత కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వాసవి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా లయన్స్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కట్టా కృష్ణార్జున రావు మాట్లాడుతూ సోమవారంతో ఐదు సంవత్సరాలు కౌన్సిలర్లుగా పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్నారని వార్డు ప్రజలు నమ్ముకుని గెలిపించిన ప్రజలకు ఎంతో సేవలు అందించారని తమ తమ వార్డులలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ప్రజలకు సహాయ సహకారాలు అందించి తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు అవినీతి ముద్ర లేకుండా ఐదు సంవత్సరాలుగా కొనసాగారని ఆయన అన్నారు ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని కృష్ణమూర్తి ఆకాంక్షించారు సేవే పరమావధిగా కొనసాగుతున్న లయన్స్ సభ్యులైన వీరిని అభినందించారు అనంతరం సన్మాన గ్రహీతలు మాదినేని సునీత ముళ్ళపాటి సీతారాములు వనమా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఇంతకాలం సహకరించిన వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డు ప్రజల అందించిన తోడ్పాటు మరువలేనిదని కౌన్సిలర్లుగా గెలుపులో లయన్స్ క్లబ్ వైరా కూడా ముఖ్యపాత్ర వహించిందని క్లబ్ ద్వారా అందించిన సేవా కార్యక్రమాలు కూడా మాకు గెలుపుకు తోడ్పడ్డాయని వారన్నారు ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించటం లోని ముందుంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మాజీ సభ్యులు కట్టా కృష్ణార్జునురావ్ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు నూకల శ్రీనివాసరావు ఏడు నూతల బుచ్చి రామారావు నూకల ప్రసాదరావు సభ్యులు ఏపూరి రాజారావు కొల్లా రాంబాబు పులికృష్ణార్జునరావు మాదినేని దుర్గ ప్రసాద్ రంగా సత్యనారాయణ షేక్ లాల్ అహ్మద్ వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.



# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలి....

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
## రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలి..
## ఖమ్మం లోని 15వ డివిజన్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 27 (అక్షరంన్యూస్)
అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ లో పర్యటించి 8 కోట్ల 45 లక్షలతో అల్లీపురం నుండి రామకృష్ణపురం వరకు, అల్లీపురం నుండి జంగాల కాలనీ వరకు, అల్లీపురం ఎన్.టి.ఆర్. విగ్రహం నుండి ధంసలాపురం వరకు చేపట్టిన 3 రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటలు ఇక్కడ కొంత మంది రైతులు బాగా వేసారని, మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ కు మారాలని, ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, మిర్చి, పత్తి, వరి పంటల కంటే అధికంగా లాభం వస్తుందని, మూడు సంవత్సరాల వరకు కూరగాయలు, ఇతర అంతర పంటల వల్ల ఆదాయం వస్తుందని అన్నారు. భూములు ప్రస్తుతం బంగారంతో సమానమని, మన దగ్గర వాతావరణం, ఎరువుల బట్టి తెగుల్లు వస్తున్నాయని, పత్తి, మిర్చి పంటల దిగుబడి తగ్గిపోతుందని, రైతులు ఈ అంశాలను గమనించాలని, ఆయిల్ పామ్ పంటతో కోతుల బాధ, తుఫాను ఇబ్బంది ఉండదని అన్నారు. 15వ డివిజన్ లో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చిన తర్వాత బీటీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మనం చేసే పని 10 కాలాల పాటు ఉండాలని, రోడ్డుపై ర్యాంపులు తొలగించా లని అన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేశామని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా పథకాలు ప్రారంభించామని అన్నారు. పేద ప్రజలకు సంబంధించిన పథకాలు పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో అసలైన అర్హులకు పథకాలు చేరాలని, ఎవరైనా అనర్హులు పథకాలకు ఎంపికైతే అధికారులకు సంపూర్ణ సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 40 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిందని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయం చేయని భూములకు సహాయం తొలగించాలని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. అనర్హులకు పథకాలు చేరితే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 25 వేల కోట్లు కావాలని, రైతు భరోసా క్రింద 10 వేల కోట్లు ఇస్తున్నామని, రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు చేపట్టామని, అక్కడ ప్లాస్టిక్ నిషేధమని అన్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు కరుణ, కమర్తపు మురళి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి..

**విధ్యానగర్లో గ్రామసమాఖ్య భవనం ప్రారంభం.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం /చుంచుపల్లి/ జనవరి 27 /అక్షరం న్యూస్ –

: మహిళలు ఆర్థికాభివృద్ధివైపు అడుగులు వేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండల పరిధిలోని విధ్యానగర్లో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన వెలుగు కిరణం గ్రామా సమాఖ్య కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితమయ్యే రోజులకు స్వస్తి పలకాలని సూచించారు. సమాఖ్య ద్వారా బ్యాంకు రుణాలు పొంది వ్యాపారాలవైపు అడుగులు వేయడం ద్వారా కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకొని కుటుంబానికి బాసటగా నిలవాలన్నారు. బ్యాంకులు సకాలంలో రుణాలు మంజూరు చేసి సంఖ్యలను ప్రోత్సహించాలని కోరారు. సమాఖ్య సౌకర్యార్థం భావన నిర్మాణానికి దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. స్థానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని, కూనంనేని చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. అనంతరం సమాఖ్య సభ్యులు సాబీర్ పాషాను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వాసిరెడ్డి మురళి, స్థానిక నాయకులు, దాతలు వర్ధన్ రావు, శ్యామ్, కృష్ణ, కృష్ణమూర్తి, నాగేశ్వర్ రావు, రాంబాబు, మని, రామకృష్ణ, ప్రభ, సామినేని రామారావు, మాగోరెడ్డి, రాణి, ప్రసాద్, వివిధ బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం



చొప్పదండి/ కరీంనగర్, జనవరి 27 (అక్షరం న్యూస్ )

జనవరి 27 వ తేదీ సోమవారం రోజున గంగాధర మండలం కురిక్యాల గ్రామ శివారు వరద కాలువ దగ్గరలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన గుర్తుతెలియని ఆడ మనిషి శవం లభ్యం అయింది. ఇట్టి ఆడ మనిషి శవం దాదాపు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని,మృతదేహాన్ని గుర్తు పట్టినవారు ఈ క్రింది నంబర్లకు తెలుపవలసిందిగా కోరుచున్నామని గంగాధర పోలీసులు తెలిపారు. ఈ నంబర్లకి ఎస్ఐ గంగాధర 8712670768,సిఐ చొప్పదండి.8712670721 నంబర్ లకి ఫోన్ చేసి వివరాలు తెలుపగలరని పోలీసులు తెలిపారు.

# గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించండి



ఐటిడిఎ, అటవీ శాఖ అధికారులకు వినతి.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా..

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 27 / అక్షరం న్యూస్ – లక్ష్మీదేవిపల్లి మారుమూల ఏజెన్సీ గ్రామాల పోదు రైతులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు కోసం విద్యుత్, మోటార్ల ఏర్పాటు చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. మండలంలోని లష్మిపురం, బొజ్జలగూడెం, చింతకుంట గ్రామపంచాయతీల్లో పర్యటించి అక్కడి పోడు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు వినతిపత్రం అందించి ఐటిడిఎ అధికారులకు సమస్యను వివరించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ మూడు గ్రామపంచాయతీల్లోని గిరిజన రైతులు అనాదిగా పోడు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరి భూములకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు 120 మంది గిరిజన రైతులు తమ భూములకు విద్యుత్, బోర్ల ఏర్పాటు చేయాలనీ దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అధికారులు స్పందించి త్రి పేస్ విద్యుత్, బోర్ల ఏర్పాటు చేయడంద్వారా గిరిజనులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కోరారు. సాబీర్ పాషా వెంట మండల నాయకులు దార శ్రీనివాస్, వర్స రామస్వామి, జోగా రామయ్య, కంటెం సత్యనారాయణ, రాజశేఖర్ తదితరులు వున్నారు.

# పారిశుధ్య కార్మికులకు గణతంత్ర దినోత్సవం సందర్బంగా నగదు అందచేత ..



వెయ్యి రూపాయలు నగదు అందచేసిన

సివిల్ ఇంజనీర్ కాన్సల్టెంట్ కళ్లెపెల్లి మహేష్

చొప్పదండి /కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

గణతంత్ర దినోత్సవం సందర్బంగా చొప్పదండి పట్టణ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు చొప్పదండి పట్టణానికి చెందిన సివిల్ ఇంజనీర్ కన్సల్టేన్ట్ కళ్లెపెల్లి మహేష్ తన తల్లీ కీర్తి. శే. కళ్లెపెల్లి శంకరమ్మ జ్ఞాపకర్థం 1000 రూపాయలు విరాళం అందచేశారు. ఈయొక్క విరాళాన్ని మహేష్ తన తల్లి పేరిట 2012 వ సంవత్సరము నుండి పారిశుధ్య కార్మికులకు అందచేస్తున్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి... అదనపు కలెక్టర్ వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 27/ అక్షరం న్యూస్ –

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..... .

టేకులపల్లి మండలం ప్రగల్లపాడు గ్రామంలో లో నివసిస్తున్న భూక్య సుక్య %o/శీ% హిరామల్ లేటు సర్వేనెంబర్ 133 /146 లోగల 1.24 కుంటల భూమి తన నాన్నగారైన హీరామల్ పేరు మీద పాస్ బుక్ ఉన్నదని, దానిని తన పేరు మీదకు మార్చుకొనుటకు పలుమార్లు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి ఉన్నానని చేసిన కావున త్వరితగతిన సమస్యను పరిష్కరించి తన పేరు మీద పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ కు ఎండర్స్ చేశారు.

ములకలపల్లి మండలం చంద్రుకుంట గ్రామానికి చెందిన ఎస్టీ కోయ గిరిజనులు 40 కుటుంబాలు పోడు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని ప్రభుత్వం మాకు పోడు మీద హక్కు పత్రం కల్పించిందని మేము సంవత్సరానికి ఒక పంట మాత్రమే వేసి ప్రస్తుతం మన జీవనం కొనసాగిస్తున్నామని మాకు బోర్లు మరియు కరెంటు అనుమతిస్తే మేము మా గ్రామస్తులం అందరం రెండు పంటల వ్యవసాయం చేస్తూ మా పిల్లల చదువులకు మా అప్పులు తీర్చుకొనుటకు ఆర్థికంగా మాపు ఉపయోగపడుతుందని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.. పాల్వంచ మండలం, నవభారత్ గ్రామం, గాంధీనగర్ కు చెందిన భూపతి ప్రమీల తన కుటుంబ సభ్యులతో కలిసి 5-4-193 నెంబర్ గల ఇంటిలో నివసిస్తున్నామని ప్రభుత్వ పథకం అయినటువంటి గృహ జ్యోతి పథకమునకు నేను అర్హురాలినిగా భావించి దరఖాస్తు చేసుకోని ఉన్నానని నా యొక్క కరెంటు మీటర్ సర్వీస్ నెంబర్ ను గృహ జ్యోతి పథకమునకు అర్హురాలు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు.

. పాల్వంచ గాంధీనగర్, ఐదో వార్డు కు చెందిన అలవాల భారతమ్మ %ఎ/శీ% అలవాల యాకయ్య గత 50 సంవత్సరాలుగా 11-2-223 ఇంటిలో నివసిస్తున్నామని ఇల్లు కురుస్తున్నందున మా ఇంటిని మరల నిర్మించుకొనుటకు కూల్చివేసి ఇంటి నిర్మాణ అనుమతి కొరకు మున్సిపల్ అధికారులు సంప్రదించగా మున్సిపాలిటీ నుండి అధికారులు వచ్చి ఫోటోలు తీసుకొని వివరాలు కూడా తీసుకోవడం జరిగిందని అనుమతుల గురించి అడిగితే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతి లేకపోవడంతో నేను నా భర్త మరియు నలుగురు పిల్లలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని మా కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆరుబయట నిద్రించుచుండగా వీధి కుక్కలు వచ్చి నన్ను కరిచినవని ఇదే విషయమై మున్సిపాలిటీ వారికి కూడా తెలియజేయడం జరిగినదని అయినా కానీ మాకు ఎటువంటి న్యాయం జరగలేదని మాకు ఇంటి నిర్మాణం కొరకు అనుమతులు ఇప్పించగలరని చేసిన దరఖాస్తు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు.

. ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ అన్నారంకు చెందిన గ్రామ రైతులు ముర్రేడు వాగు నందు పిల్లర్ 20 మోటార్స్ వేసే రైతులు వ్యవసాయం చేస్తున్నామని రాత్రిపూట ఇసుక ట్రాక్టర్ వల్ల నీరు అడుగంటుతున్నాయని వ్యవసాయం చేయడానికి ముర్రేడువాగులో నీరు ఉండట్లేదు ములకలపల్లి ఎమ్మార్వో కి చెప్పిన పట్టించుకోవట్లేదు ఈ రెండు నెలల వరకు ఇసుక ట్రాక్టర్ ను ఆపు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఏ డి మైన్స్ శాఖాధి కి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**: అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 27/ అక్షరం న్యూస్ –

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ%ొ%. జనవరి 29 నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 10173 మంది రెండవ సంవత్సరం 10,062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో 65 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెక్షన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని , కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించ వద్దని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ ,టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి , ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ అరవింద్ బాబు, జిల్లా అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు.**
- **నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / జనవరి 27/ అక్షరం న్యూస్ – జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం
- పాల్గొన్న అంబేద్కర్ సంఘం నాయకులు, రాజకీయ నాయకులు



చొప్పదండి /కరీంనగర్, జనవరి 26 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చొప్పదండి పట్టణ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కదారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హాజరు అయిన వక్తలు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత ను వివరించారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, చొప్పదండి పట్టణ 9 వ వార్డు కౌన్సిలర్ కొత్తూరి మహేష్,అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడారి గంగరాజు, చొప్పదండి పీఏసీఎస్ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి,డీసీసీ వర్కింగ్ ప్రేజిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఆరెల్లి చంద్ర శేఖర్ గౌడ్,పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్, ముద్దం తిరుపతి, సంబోజి సునీల్ ,సివిల్ ఇంజనీర్ కన్సల్టెంట్ కళ్లెపెల్లి మహేష్, బీసీ సంక్షేమ సంఘం మండల మాజీ అధ్యక్షులు చల్ల కృష్ణ, అంబేద్కర్ సంఘం నాయకులు రాజలింగం,కోదాటి రాజలింగం, కళ్లెపెల్లి నవీన్,కళ్లెపెల్లి అరవింద్, కొలపురి ప్రభాకర్,మాచర్ల రోహిత్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




చొప్పదండి/ కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం చిట్యాలపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండలంలోని చిట్యాలపల్లిలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు.

రానున్న నాలుగేళ్లతో పాటు, మరో ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వారు మాత్రం పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అలాగే ఒక్క ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు వారి గడపలకు చేరవేర్చే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల, జిల్లాస్థాయి అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో గణతంత్ర దినోత్సవం

**పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని స్థానిక నాయకులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం, దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడ్డ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రజలకు,అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, నియోజకవర్గ ప్రజలందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెగి కెనాల్ లో పడ్డ 33 కేవీ విద్యుత్ వైర్ ని బయటకు తీసిన గుగులోతు రాజు నాయక్

**సాహసం గా ఒక్కడే కెనాల్ లో దిగి వైర్ ని బయటకు తీసిన**

**విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్ మెన్ గా విధులు**

**నిర్వహిస్తున్న గుగులోతు రాజు**



కరీంనగర్ జనవరి 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా కొతపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో బద్దిపల్లి సబ్ స్టేషన్ కి విద్యుత్ సరఫరా చేసే 33 కె వి విద్యుత్ వైర్లు తెగి ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ లో పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరుగలేదు. విద్యుత్ శాఖ ఆసిఫ్ నగర్ సెక్షన్ పరిధిలోని బద్దిపల్లి గ్రామంలో అసిస్టెంట్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న గుగులోతు రాజు నాయక్ ఎస్సారెస్పీ కాలువలో భారీ నీటి ప్రవాహం ఉన్న కూడా కెనాల్ లో ఈదుతు 33 కేవీ విద్యుత్ లైన్ ని కెనాల్ లోంచి బయటకు తీసి బైండింగ్ కొట్టి విద్యుత్ పునరుద్ధరించాడు.రాజు చేసిన సాహసానికి ఉన్నతాధికారులు డిఈ రాజాం,ఎస్ఈ రమేష్ బాబు,ఆసిఫ్ నగర్ సెక్షన్ ఏఈ చంద్రశేఖర్, కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ ఏడీఈ గాదం రఘు,తోటి కార్మికులు రాజును అభినందించారు.


# జిల్లా పోలీస్ బాస్ అభినందనలు అందుకున్న దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జనవరి 27/ అక్షరం న్యూస్ :-

దమ్మపేట మండల పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బి సాయి కిషోర్ రెడ్డి 2024 వ సంవత్సరంలో దమ్మపేట మండల పరిధిలో తనదైన శైలిలో లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించినందుకు సోమవారం జిల్లా పోలీస్ బాస్ స్వయంగా అభినందించి సాయి కిషోర్ రెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ విషయం గురించి స్థానిక పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ ఆయన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుండి మండలంలోని అనేక అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టారని, చట్టపరంగా వ్యవహరిస్తే, స్నేహితుడిలా, చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే బాధ్యత కలిగిన పోలీసులా ఉంటూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తన కర్తవ్యం తాను నిర్వహిస్తున్నారు కాబట్టే ఆయనకు ఇంతటి గౌరవం దక్కిందని స్థానిక పోలీస్ సిబ్బంది ఆయనను అభినందిస్తున్నారు.

# కర్షక రైతు ఉత్పత్తి దారుల సహకార సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం




చొప్పదండి/ కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

కర్షక రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంస్థ వద్ద చైర్మన్ వెల్మ . ఎవన్ రెడ్డి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు సంస్థ లక్ష్యము – ఆశయం రైతుల పెట్టుబడి తగ్గించి ఆదాయాన్ని మెరుగుపరచటం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ రైతు ఉత్పత్తి దారుల సంస్థలు అందించే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహార మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ సంస్థలు రైతులు పండించిన పంటలను ఎక్కువ ధరలకు అమ్ముకునే సదుపాయాలు కల్పిస్తున్నాయి,అలాగే రైతులు పండించిన పంటలను ఫుడ్ ప్రసెసింగ్ చేసి మరి కొద్ది మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్. వెల్మ . హనుమంతారెడ్డి, ప్రధాన కార్యదర్శి అమరగొండ. శ్రీనివాస్, డైరెక్టర్లు ఓరుగల. ఎల్లయ్య, నిట్టు. శ్రీనివాస్,సిరికొండ. రాజు, తాళ్లపెల్లి మల్లేశం, అమరగొండ శ్రీనివాస్, సీఈఓ అమరగొండ అశోక్, అకౌంటెంట్ పెద్దేల్లి మౌనిక పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం
- పారిశుధ్య కార్మికుల చేత జెండా ఎగరవేత



చొప్పదండి /కరీంనగర్, జనవరి 26 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో చొప్పదండి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులచే జెండా ను ఎగుర వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత ను వివరించారు.చొప్పదండి పట్టణ 9 వ వార్డు కౌన్సిలర్ కొత్తూరి మహేష్,అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడారి గంగరాజు, సివిల్ ఇంజనీర్ కన్సల్టెంట్ కళ్లెపెల్లి మహేష్, బీసీ సంక్షేమ సంఘం మండల మాజీ అధ్యక్షులు చల్ల కృష్ణ, అంబేద్కర్ సంఘం నాయకులు రాజలింగం,కళ్లెపెల్లి అరవింద్, కొలపురి ప్రభాకర్,మాచర్ల రోహిత్, అంబేద్కర్ సంఘం నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



చొప్పదండి /కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో పాల్గొన్న బీజేపీ నాయకులు గణతంత్ర దినోత్సవం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్,బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా చొప్పదండి పట్టణ అధ్యక్షులు వడ్లురి సుధాకర్,బీజేపీ నాయకులు జిట్టా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం రిటైర్ ఉద్యోగుల సేవలు అభినందనీయం

**మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 27/ అక్షరం న్యూస్ : ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులుగా 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు సేవలు అందించి రిటైర్మెంట్ తర్వాత నాకు ఎందుకులే అని కూర్చోకుండా ప్రజలకు మరేంతో సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతిరోజు తమ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, కంటి చికిత్సా శిబిరాలు యువతకు ఇతర సామాజిక సంఘాలకు ఆదర్శనీయమని ఆయన అన్నారు. వృద్ధాప్యంలో తమ విలువైన సమయాన్ని ప్రజాసేవలో గడపడం మనమందరం గర్వించదగ్గ విషయమని, వీరి నుండి అనేక విషయాలు నేర్చుకునేందుకు అవకాశం ఉందని వారి అడుగుజాడల్లో నడుస్తూ భవిష్యత్తులో కూడా ప్రజలందరూ సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఇంతటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ సంస్థ సభ్యులకు ప్రభుత్వం తక్షణమే కార్యాలయం నిర్మించుకునేందుకు పది సెంట్లు స్థలం, కోటి రూపాయల నిధులను సమకూర్చి సంస్థ సభ్యులు మరెన్నో సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేందుకు ప్రభుత్వం తగు చొరవ తీసుకోవాలని, ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా చేయూతను అందించాలని ఆయన కోరారు. ఈ విషయమై ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులుగా పనిచేస్తున్న భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు తగు చొరవ తీసుకోవాలని, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఫారెస్ట్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పొదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ తగు చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ రావడం మాదిగ లకు దక్కిన గౌరవం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 27/ అక్షరం న్యూస్ :స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్ ఆధ్వర్యంలోమందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశం ఉద్దేశించి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు భద్రాచలం మండలం ఇంచార్జ్ అలవాల రాజా మాదిగ పెరియార్ పాల్గొని మాట్లాడుతూ.30 ఏళ్ళ ఆత్మగౌర పోరాట యోధులు మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ సమాజానికి దక్కిన గౌరవం అని అన్నారు. మందకృష్ణ మాదిగ పేదల సంక్షేమం కోసం చేస్తున్న పోరాటం ఈరోజు పద్మశ్రీ తో సత్కరించడం సంతోషకరమని అన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమానికి భద్రాచలం నుండి ఇంటికొక వ్యక్తి సంకకు డప్పుతో మహా ప్రదర్శనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎస్పి, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ, భద్రాచలం మండల సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ ఉంగుటూరు వీరరాఘవులు మాదిగ, మంద నరేష్ మాదిగ, గోడెటి వెంకన్న మాదిగ, శెట్టి బాలాజీ, తోకల సాయి మాదిగ, నగేష్, నరం దాస్ శివకృష్ణ, నవీన్, ఎంఎంఎస్ జిల్లా నాయకులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, గద్దల కృష్ణవేణి, తోకల సమత, కోటా ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ని ప్రశంసించిన ఆదివాసీ సంఘాల నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 27/ అక్షరం న్యూస్ : ఈ రోజు భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించి ఉన్న ఆదివాసి మ్యూజియంలో సరికొత్తగా ఆదివాసీల జీవనశైలి ప్రతిబి%శీ%భించేలా ఆదివాసి గృహాలు నిర్మించి, వారు నిత్యం తీసుకునే ఆహారాల ప్రదర్శన కోసం స్టాల్స్, పార్క్ ను ఆదివాసీ సంఘాల నాయకులు సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆదివాసి మ్యూజియాన్ని సరికొత్త హంగులతో తీర్చిదిద్దుతూ, ఆదివాసిలు నివసించే గృహాలను నిర్మించి ఆదివాసి వంటకాల కోసం స్టాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ప్రాజెక్టు అధికారి గారిని కొనియాడారు. ఈ సందర్భంగా వారు ప్రాజెక్ట్ అధికారి ని కలిసి ఆదివాసీల ఆచార వ్యవహారాలకి సంబంధించి చర్చించి మ్యూజియంలో మార్పులు చేర్పులపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆదివాసి సమితి అధ్యక్షులు పూనే%శీ% కృష్ణ దొర, ప్రధాన కార్యదర్శి%డ% అడ్వకేట్ పాయం రవివర్మ,కొండ రెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ దొర, ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర నాయకులు కొండ్రు వీరస్వామి, ఆదివాసి నాయకులు సో%శీ%దే రవికుమార్, కనితి రాధ మరియు నాయకులు పాల్గొన్నారు.

## గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 130 కుటుంబాలకి 1000 చొప్పున ఆర్థిక సహాయం



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 27 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా లో భాగంగా సోమవారం రోజు చొప్పదండిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి ఆధ్వర్యంలో 130 కుటుంబాలకు 1000 రూపాయల చొప్పున పంపిణీ చేశారు ..

ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పేరుమండ్ల గంగయ్య గౌడు,ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్,సురేష్,రాకేష్,ఎంశీవో అనుమల్ల రాజశేఖర్,దూసకైలాసపతి, ఎలిగేటి వెంకటేశం,సిరిపురం ఆంజనేయులు, వల్లాల సాయి కృష్ణ, ఇప్పనపల్లి రాజేశం, అనుమల్ల రమణ, సిరిపురం లింగమూర్తి, కళ్యాణం శ్రీనివాస్ వల్లాల వినయ్ కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల కు అల్పాహారం అందించేందుకు చొరవ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతులు 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రమంలో వారికి అల్పాహారం అందించేందుకు చర్యలు చేపడతామని మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి వివరించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వి ఆర్ ఫర్ సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లక్ష్మణరావు సారథ్యంలో అవసరం మేరకు అల్పాహార వితరణ ఏర్పాట్లను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం నుంచి పరీక్షలు పూర్తయ్యే వరకు చూస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు నిరంజన్, ఉపాధ్యాయుడు శివరాం, ట్రస్ట్ కోశాధికారి దిలీప్ కక్కడ్, గోల్డెన్ ఒరియల్ అపార్ట్మెంట్ సుబ్రహ్మణ్యం, నరసింహ, మురళి రావు, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 27/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా మున్సిపల్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ ప్రత్యేక అధికారిగా నియమితులైన జే శ్రీనివాస్ రావు బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు కమిషనర్ డి ప్రదీప్ కుమార్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ వివిధ సెక్షన్ల అధికారులను, సెక్షన్ అసిస్టెంట్లను, వార్డ్ అధికారులను, సిబ్బందిని ప్రత్యేక అధికారికి పరిచయం చేశారు. తదనంతరం సమావేశములో పలు అంశాలపై చర్చించారు. వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ మరియు ట్రేడ్ లైసెన్స్ ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, అకౌంట్ విభాగంలో బ్యాలెన్స్, చెల్లింపులు ఆడిట్ అభ్యంతరాలు, బ్యాంక్ లింకేజ్, ఇందిరా మహిళ శక్తి స్కీమ్, వివిద టార్గెట్స్, నూతన సంఘాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డిప్యూటీ ఈఈ శివ సాయి, ఏఈఈ సంజయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేఎంసీ, నార్సింగి మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా శ్రీధర్ నియామకం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 27/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి మున్సిపాలిటీలకు పి శ్రీధర్ ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. ఈ మేరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు కార్పొరేషన్ సిబ్బందిని కమిషనర్ పరిచయం చేశారు. అనంతరం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సెక్షన్ల అధికారులను, సెక్షన్ అసిస్టెంట్లను, వార్డ్ అధికారులను, సిబ్బందిని ప్రత్యేక అధికారికి పరిచయం చేశారు. తదనంతరం సమావేశములో పలు అంశాలపై చర్చించారు. వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్ ల జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ వసూలు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు వన మహోత్సవం నందు గల టార్గెట్స్ ప్రకారము నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణ, రాబోవు సంవత్సం లో టార్గెట్స్ ప్రకారం నర్సరీల పెంపు, వివిధ వార్డులలో వీధి దీపాల నిర్వహణ, నూతన లైట్లు ఏర్పాటు, రిపైర్స్, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, కోర్టు కేసులు, అకౌంట్ విభాగంలో బ్యాలెన్స్, చెల్లింపులు, ఆడిట్ అభ్యంతరాలు, బ్యాంక్ లింకేజ్, ఇందిరా మహిళ శక్తి స్కీమ్, వివిద టార్గెట్స్, నూతన సంఘాల ఏర్పాటు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## పదవీ విరమణ పెంపుకు ప్రభుత్వం సుముఖంగా ఉండడం అభినందనీయం

**బి విద్యాసాగర్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : యూనివర్సిటీల బోధన సిబ్బంది పదవి విరమణ వయస్సును పెంచడానికి ప్రభుత్వం సుముఖంగా ఉండడం అభినందనీయమని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు బి విద్యాసాగర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ.. పదవీ విరమణ వయసును పెంచడం గురించి ప్రభుత్వం ఆలోచించడం గొప్ప విషయం అని అన్నారు. ఐదు సంవత్సరాలుగా పదవి విరమణ వయసు పెంచాలని గత ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. అంతేకాకుండా యూనివర్సిటీలకు బీసీలను నియమించాలని నిధులు ఏర్పాటు చేయాలని అన్నారు. దీంతోపాటు యూనివర్సిటీల రిక్రూట్మెంట్ ప్రక్రియను పూర్తి చేసి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. యూనివర్సిటీలు బలోపేతం అయ్యేందుకు సహకరించాలని కోరారు.

## మణికొండ రెడ్డి ఫౌండేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : నూతన సంవత్సరంలో రెడ్డి ఫౌండేషన్ మరింత ముందుకు సాగాలని రామకృష్ణారెడ్డి, బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి, అన్నారు. సోమవారం మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫౌండేషన్ తరపున పేద వారికి అండగా నిలుస్తామని అన్నారు. ఈ మేరకు ఫౌండేషన్ కృషి చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, ఎంఆర్ ఎఫ్ అధ్యక్షులు కూచికుల్ల నరేందర్ రెడ్డి, కార్యదర్శి కాందాడ శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి ఏ.శ్రీపతి రెడ్డి, మెంబెర్స్ ఎస్.రామసుబ్బారెడ్డి, కె.శరత్ రెడ్డి, ఉంద్యాల బాల్ రెడ్డి, కె. రామ్ రెడ్డి, ఉతమ్ కుమార్ రెడ్డి, వెంకట్ రమణ రెడ్డి, కిషన్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి, ఏ.కృపాకర్ రెడ్డి, పి.శ్రీకాంత్ రెడ్డి, సుభాష్ చంద్రా రెడ్డి, యన్.నారాయణ్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, గణేష్ రెడ్డి, స్వాతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## ప్రజలకు అండగా ఉంటా పూలపల్లి రాజేందర్రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేయడం జరుగుతుందని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో డిప్యూటీ మేయర్ సొంత నిధులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు సేవలు చేసేందుకు అధికారం అడ్డు కాదని అన్నారు. నిరంతరం ప్రజాసేవకు అంకితమై పని చేసే క్రమంలో ఎంతటి కష్టాన్నయినా భరిస్తామని వివరించారు. ఈ బోర్ అందుబాటులోకి వస్తే ఆలయానికి, వేసవి కాలంలో ప్రజలకు నీటి కొరత తగ్గనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వం..



సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి
ఒక్కరికి అందిస్తాం...
ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్
ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/ 27 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కొడవటి మెట్ట గ్రామంలో ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఆమె చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని స్పష్టంగా హామీ ఇచ్చారు. అర్హులైనప్పటికీ తమ పేర్లు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని అన్నారు. ఎమ్మెల్యే దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కేకును ఏర్పాటు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేసే మిఠాయిలు తినిపించారు.అదేవిధంగా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ను సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఆర్డీవో రాజేందర్ గౌడ్ ,ఎంపీడీవో చంద్రమౌళి, ఏవో తాజుద్దీన్, ఆర్ ఐ మోహినుద్దీన్, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, రఘుపతి రెడ్డి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన. ..



వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్
ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/వైరా జనవరి 27 (అక్షరంన్యూస్)
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా తల్లాడ మండల పరిధిలోని

అంబేద్కర్ గ్రామంలోని డాన్ బాస్కో పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ రోడ్డు ప్రమాదాలు పై వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ అవగాహన సోమవారం కల్పించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల గురించి తల్లిదండ్రులకు సమాజంలోని ప్రజలకు సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్ట్, హెల్మెంట్ లేకుండా వాహనాన్ని నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు వివరించారు.అదేవిధంగా:ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాల పై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు. కారులో వెళ్లేటప్పుడు తప్పకుండా సీట్ బెల్టు ను వాడాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించినప్పుడు ఏ మాత్రం కూడా వాహనాల జోలికి వెళ్లకూడదన్నారు.మద్యం మానవుల్లోని నరాల్లోకి వెళ్లి నిద్రవస్థకు వెళ్తామని, అలాంటప్పుడు నిద్రతో పాటు వాహనాలు వెలుగులు డబల్ గా కనిపించడంతో ప్రమాదాలకు గురి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రోడ్డుపక్కన ఉన్న సిగ్నల్ ను వాటి విలువలను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిగ్నల్ సూచిక బోర్డుల ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు అన్నారు. మూల మలుపుల వద్ద ఓవర్టేక్ చేయవద్దని పూర్తిగా ఎడమవైపు వెళ్ళాలని సూచించారు. అదేవిధంగా ఎప్పుడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయం స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమ చికిత్స తో పాటు 108,101,104 లకు సమాచారం అందించి వారి ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. ఇవి గమనించి మన ప్రాణాలతో పాటు ఎదుట వచ్చే వారి ప్రాణాలను కాపాడటానికి సహకరించాలని అన్నారు.ఈ సూచనలపై విద్యార్థిని విద్యార్థులు అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ రవిచంద్ర, కానిస్టేబుల్ ఎస్ అశోక్ కుమార్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి

కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ కు విన్నవించిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ళ నరేష్

కరీంనగర్ /చిగురుమామిడి/జనవరి 27(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల కేంద్రంలోని రెవెన్యూ శివారులో సర్వే నంబర్ 840,841 లో ఉన్న ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ ను ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తల్లా నరేష్ సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో కలిసి విన్నవించారు.ఈ ప్రభుత్వ భూమి విషయంలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అభ్యంతరాలు తెలియజేస్తూ గత తహశీల్దార్ ఇప్ప నరేందర్ కు వినతి పత్రం అందజేశామని గుర్తు చేశారు.దీనిపై ఆర్డీవో స్పందిస్తూ.. ప్రభుత్వం పూర్తిగా భూమి కేటాయించకుండా ఏ విధంగా హద్దురాలు పాతుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తహశీల్దార్ రమేష్ ను హద్దురాళ్ళు తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు కాపాడుతామని హామీ ఇచ్చారు.

### ప్రశ్నించినందుకే సీనియర్ అసిస్టెంట్ సంతోష్ బదిలీ

మండల రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 840,841 లో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిని ప్రశ్నించినందుకే దళితుడైన సీనియర్ అసిస్టెంట్ సంతోష్ ను బదిలీ చేయించారని తల్లా నరేష్ ఆరోపించారు.తమకు సహకరించలేదనే నేపంతోనే కుట్రపూరితంగా బదిలీ చేయించడాన్ని మండల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.మండల రెవెన్యూ కార్యాలయంలో ఈడబ్ల్యూఎస్ దొంగ సర్టిఫికెట్ల జారి కుంభకోణంలో బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.సీనియర్ అసిస్టెంట్ ను బదిలి చేయించిన వారికి ఈ కుంభకోణం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల కుంభకోణంలో బాధ్యులపై చర్యలు తీసుకునేంతవరకు పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సహకరించాలి

కరీంనగర్/చిగురుమామిడి/జనవరి27 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సహకరించాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డికి, చిగురుమామిడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చిగురుమామిడి మండలంలో గత కొన్ని సంవత్సరాల నుండి వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి ఎలాంటి జీతభత్యాలు లేక, మెరుగైన వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరామని, అప్పటినుండి ఇప్పటివరకు ఇంటి స్థలాల విషయం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి చిగురుమామిడి మండల జర్నలిస్టుల సమస్యను



తీసుకువెళ్తానని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల ఇంటి స్థలాలను మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొంకట బాలయ్య, ఉపాధ్యక్షుడు ఎనగందుల రవీందర్, గుడికందుల దాసు, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ముల్కనూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్, పాల్గొన్నారు.

## వారి ప్రవర్తన బాగాలేదు : మంచులక్ష్మి



టాలీవుడ్ ప్రముఖ నటి మంచు లక్ష్మి ఇండిగో విమానాయాన సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారని మండిపడింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెట్టిందామె. అంతేకాదు తన పోస్టులకు ఇండిగో సంస్థను కూడా ట్యాగ్ చేసింది.' నా లగేజ్ బ్యాగేజ్‌ను పక్కకు తోసేశారు. కనీసం నేను నా బ్యాగ్ ఓపెన్ చేసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వలేదు. వాళ్లు చెప్పింది వినకపోతే నా బ్యాగును గోవాలోనే వదిలేస్తామన్నారు. ఇది చాలా దారుణం. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారు. ఇంకా పచ్చి నిజం మాట్లాడుకోవాలంటేవేధించారు. చివరకు నా లగేజీకి సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదు. ఒకవేళ అందులో ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా? ఇంత నిర్లక్ష్యంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడపగలుగుతున్నారు? అని వరుస ట్వీట్స్ చేసింది మంచు లక్ష్మి. అంతేకాదు తన బ్యాగుకు కనీసం లాక్ వేయలేదు, ట్యాగ్ కూడా వేయలేదని వీడియోలు సైతం అందులో షేర్ చేసింది. ప్రస్తుతం మంచు లక్ష్మి షేర్ చేసిన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మరి వీటిపై ఇండిగో విమానయాన సంస్థ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## కన్నప్పలో ప్రభాస్ కీలక పాత్ర



ప్రభాస్‌ని స్క్రీన్‌పై ఎన్ని అవతారాల్లో చూసిన చాలు అనిపించడం లేదు. అందుకేనేమో రెబల్ ఫ్యాన్స్ 'కన్నప్ప'లో ప్రభాస్ లుక్ కోసం చాలా ఎగ్జైట్ అవుతున్నారు. ఈ బజ్ ని దృష్టిలో పెట్టుకొనే మంచు విష్ణు మెగా ప్లాన్ వేశాడు. ఇప్పటి వరకు సినిమాలోని కీలక పాత్రల లుక్స్ అని రిలీజ్ చేసిన విష్ణు.. ప్రభాస్ లుక్ మాత్రం కాస్త ఆలస్యం చేశాడు. గత సోమవారం శివుడి పాత్రలో అక్షయ్ లుక్ రిలీజ్ చేయగా, కేవలం ప్రభాస్ లుక్ మాత్రమే బాకీ ఉంది. మరోవైపు ఈ సినిమా రిలీజ్ ఏప్రిల్ మాసంలో ఉంది.

ఈ నేపథ్యంలోనే ప్రభాస్ లుక్ ని మహాశివరాత్రికి రిలీజ్ చేస్తారేమో అంతా భావించారు. కానీ విష్ణు సూపర్ ట్విస్ట్ ఇచ్చాడు. ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పుడు ప్రభాస్ ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. ఎందుకంటే అందరి పాత్రలు ఎంతో కొంత కనిపించిన ప్రభాస్ నామాల దర్శనంతోనే ఫ్యాన్స్ కి సరిపెట్టేశాడు విష్ణు. విష్ణుకు కావాల్సింది కూడా అదే. ఎందుకంటే దీంతో ప్రభాస్ ని చూడటానికి అందరిలో స్పెషల్ బజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే విష్ణు తన సోమవారాల సెంటి మెంట్ తో వచ్చే సోమవారం(ఫిబ్రవరి 3)న ప్రభాస్ పోస్టర్ రిలీజ్ చేస్తామని ప్రకటించాడు. ప్రస్తుతానికి ఒక హాఫ్ పోస్టర్ ని రిలీజ్ చేశాడు. చాలామంది ఎక్స్‌పెక్ట్ చేసిన దానికంటే ప్రభాస్ విభిన్నంగా కనిపించడంతో ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఇప్పటికే ఇంటర్నెట్ లో ప్రభాస్ లుక్ లీక్ అయ్యింది. దీన్ని విష్ణు ఎలా కవర్ చేస్తాడో తెలియాలి అంటే ఫిబ్రవరి 3 వరకు వెయిట్ చేయాల్సిందే.

## ఓటీటీలోకి 'పుష్ప 2'

గతేడాది డిసెంబర్ 05న థియేటర్లలో విడుదలైన 'పుష్ప 2' సినిమా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసేసింది. మొదటి రోజు నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటివరకు రూ. 1890 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. తద్వారా దంగల్ తర్వాత అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమాగా రికార్డుల కెక్కింది. ఇటీవలే రిలీజ్ చేసిన పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్ కు కూడా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. కొత్త సీన్లను చూడడానికే ఆడియెన్స్ థియేటర్లకు పరుగులు తీస్తున్నారు. దీంతో చాలా చోట్ల ఇప్పటికీ పుష్ప 2 థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడుతున్నాయి. ఇదిలా ఉంటే పుష్ప 2 సినిమా థియేటర్లలో రిలీజై దాదాపు రెండు నెలలు కావస్తోంది. దీంతో ఈ బ్లాక్ బస్టర్ మూవీని ఎప్పుడెప్పుడు ఓటీటీలో చూద్దామా? అని చాలామంది వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పుడీ నిరీక్షణకు తెర పడనుంది. మరో మూడు రోజుల్లో అల్లు అర్జున్ సినిమా ఓటీటీలోకి రానుంది. పుష్ప 2 సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. థియేటర్లలో విడుదల అయిన 56 రోజుల తర్వాతే డిజిటల్ స్ట్రీమింగ్ అవుతుందని ఇదివరకే ప్రకటించారు. ఇందుకు తగ్గట్టుగానే 'పుష్ప2: ది రూల్' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తూ రీలోడెడ్ వెర్షన్‌ను డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తుంది. జనవరి 30 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో పుష్ప 2 స్ట్రీమింగ్ కు రానుంది. ఈ మేరకు పుష్ప 2 రీలోడెడ్ వర్షన్ గురువారం రిలీజ్ కానున్నట్లు నెట్ ఫ్లిక్స్ యాప్‌లో చూపిస్తోంది. కాగా డిసెంబరు 5న 3 గంటలా 20 నిమిషాల నిడివితో విడుదలైన 'పుష్ప2'కు అదనంగా మరో 20 నిమిషాల సన్నివేశాలను జత చేశారు. దీంతో సినిమా నిడివి దాదాపు 3 గంటల 40 నిమిషాలకు పెరిగింది. ఇప్పుడు ఓటీటీ వెర్షన్‌ను కూడా ఇదే రన్ టైమ్ తో స్ట్రీమింగ్ చేయనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నూ పుష్ప 2 స్ట్రీమింగ్ కానుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609